

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 4 • పేజీలు : 12 • గురువారం 3 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati






## శ్రీవారిని దర్శించుకున్న పవన్





◆ అనంతరం పవన్ ప్రాయశ్చిత్త దీక్ష విరమణ

◆ వేదాశీర్వచనం చేసిన శ్రీవారి పండితులు

◆ కూతుళ్లతో కలసి తిరుమల శ్రీవారి దర్శనం

◆ చిన్నకూతురుతో డిక్లరేషన్ ఇచ్చిన పవన్‌కళ్యాణ్

**తిరుమల, అక్టోబరు 2 (ఆంధ్రపత్రిక):** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్... దీక్ష విరమణ కోసం తిరుమలకు వచ్చారు. మంగళవారం మిగతా 7లో

◆ డిసెంబరు 2025 నాటికి బందరు పోర్టు నిర్మాణం

◆ రాజధాని పోర్టుగా బందరు అభివృద్ధి

◆ మచిలీపట్నం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

◆ పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ

◆ సంక్రాంతి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ పథకం

◆ ఏపిలో చెత్తపన్ను రద్దు

◆ మచిలీపట్నంలో స్వచ్ఛతే సేవా కార్యక్రమం

◆ పరిశ్రమలకు ఇక్కడ అవకాశం ఇస్తే ఎగుమతులు పెరుగుతాయి..

◆ రాష్ట్రాన్ని పీ4 విధానంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక..



# పోర్టు పనులు వేగవంతం చేయాలి

మచిలీపట్నంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**మచిలీపట్నం,అక్టోబరు 2 (ఆంధ్రపత్రిక):** డిసెంబరు 2025 నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మచిలీపట్నం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. పోర్టు పనుల పురోగతిపై అధికా రులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పోర్టు పనులను పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. అమరావతికి అనుసంధానంగా ఉండే పోర్టు ఇదేనని, రాజధాని పోర్టుగా దీన్ని అభివృద్ధి చేస్తామన్నారు. 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. మచిలీపట్నంలో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం అక్కడకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గత వైసీపీ పాలకులు పట్టణాన్ని పూర్తిగా మిగతా 7లో

## వడ్డీల పేరుతో వేధిస్తే కఠిన చర్యలు

- ఏలూరు కాల్ మనీ ఘటనపై హోంమంత్రి స్పందన

- అవసరమైతే క్రిమినల్ కేసులు తప్పవన్న అనిత



**అమరావతి,అక్టోబరు 2 (ఆంధ్రప్రత్రిక):** వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ మిగతా 7లో

## కొత్త పార్టీ ప్రకటించిన పీకే



**న్యూఢిల్లీ,అక్టోబరు 2 :** ఎన్నికల మాజీ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కొత్త రాజకీయ పార్టీని బుధవారం అధికారికంగా ప్రారం భించారు. 'జన్ సురాజ్ పార్టీ' పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసం గించిన ఆయన.. తమ పార్టీ రెండేళ్లుగా క్రియాశీలంగా ఉందని, ఎన్నికల సంఘం నుంచీ ఆమోదం పొందిందని వెల్లడించారు. దీంతో మిగతా 7లో

## ఇజ్రాయెల్-ఇరాన్ దాడి..

- పలు విమానాలు రద్దు




**న్యూఢిల్లీ,అక్టోబరు 2 :** ఇజ్రాయెల్-ఇరాన్ దాడి కారణంగా ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని గల్ఫ్ ఎయిర్‌లైన్స్ చర్యలు చేపట్టాయి. ఈమేరకు పలు విమాన సర్వీసుల సమయంలో మార్పులు, మరికొన్నింటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించాయి.ఎతిహాద్, ఎమిరేట్స్, ఖతార్ ఎయిర్‌వేస్, ఫ్లైదుబాయ్, మిగతా 7లో

## చీపురుపట్టిన మోదీ



- ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్ - ప్రజలు ఇందులో విరివిగా పాల్గొనాలి - స్వచ్ఛభారత్ స్ఫూర్తిని బలోపేతం చేద్దాం - విద్యార్థులతో కలసి స్వచ్ఛభారత్‌లో ప్రధాని

**న్యూఢిల్లీ,అక్టోబరు 2 :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొనాలని ఈసందర్భంగా ఆయన మిగతా 7లో

## కార్మికుల తొలగింపు సరికాదు..




◆ తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకోవాలి

◆ స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులను చేర్చుకోవాలి

◆ విశాఖలో ధర్నాకు దిగిన పిసిసి చీఫ్ షర్మిల..

**విశాఖ, అక్టోబరు 2 (ఆంధ్రపత్రిక):** విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు మద్దతుగా పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల దీక్షకు దిగారు. చంద్ర బాబు నలభై ఎనిమిది గంటల్లో 4200 మంది స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట కార్మికులను వెంటనే పనిలోకి తీసు కోనేలా చర్యలు మిగతా 7లో


ఓం నమ:శివాయ - శ్రీమాత్రే నమ:





## శ్రీ కనకదుర్గ దసరా మహోత్సవములు - 2024

బంటుమిల్లి, కృష్ణాజిల్లా

అక్టోబర్ 3 వ తేది నుండి 12 తేది వరకు జరుగు అమ్మవారి అలంకారములు, ఉభయదాతలు మరియు ప్రసాద వితరణ దాతలు

### శ్రీ దేవి శరన్నవరాత్రులలో అమ్మవారి విశేష అలంకరణలు

| తేది | వారము | అమ్మవారి అవతారము | అలంకారములు, ఉభయదాతలు |
|---|---|---|---|
| 03-10-2024 | గురువారము | శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి | శ్రీ మదన నవీన్ రెడ్డి - శ్రీమతి లక్ష్మి ప్రవలిక చి॥ జస్రిత - హైదరాబాదు |
| 04-10-2024 | శుక్రవారము | శ్రీ గాయత్రీ దేవి | శ్రీధరమల్లె వెంకట నారాయణ రావు గారు శ్రీమతి అదిలక్ష్మి గారు - తిరుపతి |
| 05-10-2024 | శనివారము | శ్రీ అన్నపూర్ణా దేవి | శ్రీధరమల్లె సీతా రామంజనేయులు (SSR) శ్రీమతి జానకీ లక్ష్మి - కనక దుర్గమ్మ సేవకులు |
| 06-10-2024 | ఆదివారము | శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి | శ్రీ పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్ - శ్రీమతి సౌజన్య హైదరాబాదు |
| 07-10-2024 | సోమవారము | శ్రీ మహా చండీ దేవి | Dr. శ్రీధరమల్లె ధనంజయ - శ్రీమతి ఫణిశ్రీ తిరుపతి |
| 08-10-2024 | మంగళవారము | శ్రీ మహాలక్ష్మీ దేవి | శ్రీ వేములకొండ వెంకట నాగార్జున శ్రీమతి సుగుమ - హైదరాబాదు |
| 08-10-2024 | మంగళవారము | శ్రీ మహాలక్ష్మీ దేవి | శ్రీ గండేపల్లి రాజేందర్ - శ్రీమతి గాయత్రీ హైదరాబాదు |
| 09-10-2024 | బుధవారము | శ్రీ సరస్వతీ దేవి (మూలనక్షత్రం) | శ్రీధరమల్లె సీతా రామంజనేయులు (SSR) శ్రీమతి జానకీ లక్ష్మి - కనక దుర్గమ్మ సేవకులు |
| 09-10-2024 | బుధవారము | శ్రీ సరస్వతీ దేవి (మూలనక్షత్రం) | శ్రీ అంపేరాయని ఉమా కార్తీక్ శ్రీమతి కనక దుర్గ - చి॥ జై ధన్విన్ - అమెరికా |
| 10-10-2024 | గురువారము | శ్రీ దుర్గా దేవి (దుర్గాష్టమి) | శ్రీ ఉప్పలపాటి హనుమంతరావు శ్రీమతి విజయలక్ష్మి - ఒంగోలు |
| 11-10-2024 | శుక్రవారము | శ్రీ మహిషాసుర మర్ధని దేవి (మహర్నవమి) | Dr. శ్రీధరమల్లె శ్రీనాథ్ - శ్రీమతి సీతా మహాలక్ష్మి తిరుపతి |
| 12-10-2024 | శనివారము | శ్రీ రాజరాజేశ్వరీ దేవి (విజయ దశమి) | అడవి సావిత్రమ్మ హైదరాబాదు |
| | | శ్రీ కస్తూరి మోహన్ శర్మ ఆలయ అర్చకులు శ్రీ కనక దుర్గ దేవస్థానం, బంటుమిల్లి | శ్రీ గరిక పాటి కూనారావు గారు ఆలయ ధర్మకర్త, శ్రీ కనక దుర్గ దేవస్థానం, బంటుమిల్లి |

భక్తులు అందరు ఈపూజా కార్యక్రమములన్నింటిలో అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ-ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి సంపూర్ణ అనుగ్రహమునకు పాత్రులు కాగలరని మనవి.



ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

# ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# ధన ఘన భారతం!

ఐక్య రాజ్య సమితి ప్రాతిపదికన భారతదేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలోనే వుంది. పేదరికం తగ్గాల్సిన అవసరం,ప్రజల తలసరి ఆదాయం పెరగాల్సిన ఆవశ్యకత దేశానికి ఉన్నాయి. కాకపోతే,తాజాగా కొన్ని సంస్థలు అందిస్తున్న నివేదికలు, అధ్యయనాల ప్రకారం చూస్తేభారత్ లో మిలియనీర్లు, మధ్యతరగతి వారి సంఖ్య సమీప భవిష్యత్తులో గణనీయంగా పెరుగుతుందని అర్థమవుతోంది. 2031 కల్లా ఈ ప్రగతి నమోదవుతుందని తెలుస్తోంది. ఇది మంచి పరిణామం. దేశంలోగత కొన్నాళ్ళుగా ధన వంతుల జనాభా పెరుగుతోంది. రానున్నదశాబ్దంలో ఈ సంఖ్య సుమారు ఐదు రెట్లు పెరగనుందని నివేదికలుచెబుతున్నాయి. మధ్యతరగతి సంఖ్య కూడా ప్రగతి బాట పట్టనుంది. పట్టణాలతో పోల్చుకుంటే,పల్లె ప్రాంతాల ఆర్థిక స్థితి మరింత మెరుగవు తుందని చెబుతున్నారు. దేశంలోని ప్రజలఆర్థిక స్థితిగతులపై ఇటీవల ఒక సంస్థ అధ్యయనం చేసింది. ఆ సంస్థ పేరు ( ప్రైస్) పీపుల్స్‌రీసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ అండ్ ఇండియా సిటిజెన్ఎన్విరాన్ మెంట్. ఏడాదికి 2కోట్ల రూపాయల కంటే ఎక్కువగా సంపాయించేవారు ఈ ఇదేళ్లలో(2021 నాటికి) రెట్టింపైనట్లు తెలుస్తోంది. ఈ సంఖ్య 18లక్షలనిసమాచారం. ఇదే సంఖ్య 2031నాటికి ఐదు రెట్లు పెరిగి91 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. మిలియనీర్ల సంఖ్య గ్రామీణ ప్రాంతాల్లో శరవేగంగా పెరుగుతోందని చెబుతున్నారు. గడిచిన ఐదేళ్లలోఈ సంఖ్యలో పెరుగుదల పట్టణాల్లో 10.46శాతం ఉండగా,గ్రామీణ ప్రాంతాల్లో 14.2శాతం నమోదైనట్లునివేదిక చెబుతోంది. ఏటా 5 లక్షలు నుంచి 30లక్షల రూపాయిల వరకూసంపాదించే మధ్యతరగతి జనాభా కూడా గణనీయంగా పెరుగుతోంది. ప్రస్తుతం ఈ సంఖ్య 43.2కోట్లు వుంది. వచ్చే 2031నాటికి 71.5కోట్లకు చేరుతుందని అంచనా. దీని ప్రకారం చూస్తే దేశంలో దాదాపు 25కోట్లమంది పేదరికం నుంచి బయటపడనున్నారని విశ్వసించాలి. ఏడాదికి 1.25లక్షల రూపాయిల కంటే తక్కువ ఆదాయం వున్న నిరుపేదల సంఖ్యవచ్చే 10 ఏళ్లలో సగానికి పైగా తగ్గే అవకాశాలు ఉన్నాయని ఈ నివేదికవెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లోవ్యవసాయ ఆధారిత వ్యాపారాలు,వ్యవసాయేతర కార్యకలాపాలు కూడా పెరుగుతున్నాయి. పల్లెల్లోవ్యాపారాలు తద్వారా ఉపాధి, ఉద్యోగాలు,ఆదాయం పెరగడం శుభపరిణామం. భారతదేశంలోమిలియనీర్ల సంఖ్య బాగా పెరుగుతోందని అంతర్జాతీయ అధ్యయన సంస్థలు కూడాచెబుతున్నాయి. ఇదంతా నాణానికి ఒకవైపు. మరోవైపు కూడా చూడాల్సిన బాధ్యత ఉంది. పెరుగుతున్న జనాభా,మౌలిక సదుపాయాల కొరత, పెరుగుతున్న అసమానతలు,నిరుద్యోగం మొదలైన జాడ్యాలు ఇంకా దేశాన్ని పీడిస్తూనే వున్నాయి. ఆర్థిక-సామాజిక అంతరాలు పూర్తిగా తొలగిపోవాలి. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ అందించే నివేదికల ప్రకారం చూసినా భారత్ లో పేదరికంతగ్గుముఖం పడుతున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు. ఈ పరిణామం ఆనందభరితం. పీవీ నరసింహారావు పుణ్యమా! అని,ఆయన తెచ్చిన ఆర్థిక సంస్కరణల వల్ల దేశం గతి మారింది. ప్రగతిరథ చక్రాలుఇంకా పరుగులెత్తాల్సివుంది. అభివృద్ధి చెందుతున్నదశ నుంచి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి భారత్ సత్వరమే చేరాలి. ఆ బాధ్యత ప్రభుత్వాలదే.

# ఇంకెంత కాలం పర్యావరణ విధ్వంసం

ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేశాయి. ఖరీఫ్ సీజనులో వ్యవసాయం సాగేందుకు వీలుగా సమతుల్య వానలు పడాల్సి ఉండగా దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. గతేడాదితో పోలిస్తే ఈ యేడు వర్షాలు అధికంగానే కురిసాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా ఎక్కడా వాననీటి నిల్వలజాడ కానరావడం లేదు. జలశక్తి అభియాన్ పేరుతో అధికారులు పర్యటనలు చేస్తున్నా ఎక్కడా వాటి ఫలితాలు కానరావడం లేదు. నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. దీనికితోడు ఇటీవల వరదలు దేశవ్యాప్తగా అతలాకుతలం చేశాయి. అయినా వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తాయి. కేళ వయనాడ్ అతలాకుతలం అయ్యింది. బీహార్ రాజధాని పాట్నా కూడా వరదనీటిలో మునిగిపోయింది. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకావం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. ప్రధానంగా ఇటీవల సాయంత్రం కురుస్తున్న వర్షాలతో హైదరాబాద్ నగరవాసులు వణికి పోతున్నారు. క్యూములోనింబస్ మేఘాలతో పలు ప్రాంతాల్లో కుండపోత వాన కురిసిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కేవలం గంట పాటు కురిసిన భారీవర్షానికే రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా వరదనీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడడం ఇప్పుడు పట్టణవాసులకు షరా మామూలయ్యింది. క్యూములోనింబస్ మేఘాలకు తోడు ఉపరిత ఆవర్తనం కారణంగా దేశవ్యాప్తంగా జోరు వానలు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోనే చూసుకుంటే రాయలసీమ, నెల్లూరు తీవ్ర వర్షాభావం ఎదుర్కొంటున్నాయి. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్థవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం.

# పది రోజుల పండుగ దసరా





హిందువులకు అత్యంత ముఖ్యమైన శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ దసరా. శరదృతువు ఆరంభంలో జరుపు కుంటున్నందున శరన్నవరాత్రు లంగా చండీ ఉత్సవాలు నిర్వహించుకోవడం అనాదిగా వస్తున్నది. ఆశ్వయుజ శుక్ల పాడ్యమి నుండి నవమి వరకు దేవీ నవరాత్రులు, పదవ రోజు విజయ దశమిని కలిపి దసరా అంటారు. దైత్య వంశంలో జన్మించిన "మహిషాసురుడు" మరణం లేని జీవితం కోసం మేరు పర్వత శిఖరం చేరి, బ్రహ్మ గురించి ఘోర తపస్సు చేయగా, సృష్టికర్త ప్రత్యక్షమై, వరం కోరుకొమ్మన్నపుడు, తనకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించమని కోరగా, జనన మరణాలు ప్రతి ప్రాణికి సహజ ధర్మాలని, ఇది ప్రకృతి విరుద్ధం కనుక మృత్యువుకు ఒక మార్గం వదిలిపెట్టి, మరే వరమైనా కోరుకొమ్మనగా, అందుకు మహిషాసురుడు ఆడది అబలయైనందున, పురుషుని చేతిలో మరణం సంభవించ కుండా వరం అనుగ్రహించమని ప్రార్థించి, అను గ్రహం పొందాడు. బ్రహ్మవరంతో బలగర్వితుడై, దేవ తలను యుద్ధంలో ఓడించి, ఇంద్ర పదవి చేపడతాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకోగా, మహిషునిపై వారికి కలగిన క్రోధాగ్ని ప్రకాశవంత తేజంగా మారి, కేంద్రీకృతమై, ఒక స్త్రీ రూపు దాల్చింది. శివుని తేజం ముఖంగా, విష్ణు తేజం బాహువులుగా, బ్రహ్మ తేజం పాదములుగా అవతరించినది 18 బాహువుల మంగళమూర్తి. ఆమెకు శివుడు త్రిశూలాన్ని, విష్ణువు చక్రాన్ని, ఇంద్రుడు వజ్రాయుధాన్ని, వరుణుడు పాశాన్ని, బ్రహ్మ అక్షరమాల, కమండలము, హిమ వంతుడు సింహాన్ని వాహనంగా సమకూర్చారు. సర్వ దేవాతాయుధాలతో, దేవి మహిషునితో భీకర పోరు సల్పి, మహిషుని పక్షాన గల ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని హతమార్చి, అనంతరం మహిషి రూప అసురుని తొమ్మిది రోజులు పోరు సల్పి పదవరోజుసంహరించినది. అప్పటి నుండి మహిషుని సంహరించిన దినం దసరా పర్వంగా జరుపబడుతున్నది. మహాలయ పక్షం యుద్ధ పక్షం కాగా, దేవాసుర యుద్ధంలో దేవతలు (ఆర్యులు) ఓడి తొమ్మిది దినాలు తమ ఇష్టదైవాలను ప్రార్థించారు. నవ రాత్రి పూజ వల్ల ఆర్యులందరికీ విజయ దశమి నాటికి గొప్ప ఆవేశం వచ్చి, వారంతా తిరిగి ఏకమై ఉత్తరాషాఢ – శ్రవణా నక్షత్రాల మధ్య భాగాన అభిజిత్తున రాక్షసులపై దాడి చేసి పూర్తిగా ఓడించి, విజయం పొందిన దశమి విజయ దశమి అయింది. ప్రాచీన కాలం నుండీ ఆర్యులు విజయ దశమి పండువగా జరుపు కున్నారు. ప్రధానంగా రాజులు విజయ యాత్ర కోసం "అగ్ని పూజ, గుర్రాలు, ఏనుగులు" మొదలైన వాటికి పూజలు చేయడాన్ని ఆచరించారు. సంబంధిత కొన్ని విశేషాలను కాళిదాసు రఘువంశం కావ్యంలో సూచించారు. "శతాగ్ని మధించుటకై , జమ్మికొమ్మ అవసరమైంది. అరణులలో అడుగు కర్ర జమ్మికర్ర, పై కర్ర రావికర్ర వాడారు. జమ్మిని స్త్రీ లింగంగా, రాగిణి పులింగంగా ఆర్యులు పేర్కొన్నారు. అగ్ని శమీ గర్భాన కలదని (శమీ గర్భాదగ్నిం మందతి) అని శ్రుతి వచనం. కనుకనే శమీ పూజ ప్రాధాన్యత ఏర్పడింది. విజయ దశమి నాడు శమీవృక్ష దర్శన సమయాన "శమీ శమయతే పాపం, శమీ శత్రు వినాశనం, అర్జు నస్య ధనుర్ధారీ, రామస్య ప్రియదర్శినీ" అనడాన్ని బట్టి రామార్జున గాథల సంబంధం స్పష్టం అవుతున్నది. రాముడు, రావణునిపై విజయం సాధించిన దినంగా, పాండవులు వనవాసం వెళుతూ, శమీవృక్షం పైనుండి తమ ఆయుధాలను తిరిగి పొందిన దినంగా, విజయ దశమి ప్రత్యేకత ఉంది. కృత యుగాన సుకేతుడు అనే రాజు తన జ్ఞాతులచే రాజ్య భ్రష్టుడై, భార్యతో కూడి అడవులలో సంచరిస్తుండగా, అంగీ రస రుషి, ఆయనకు నవరాత్రి పూజా విధులను ఉపదేశించగా, మహర్షి ఉపదేశించిన విధంగా పూజలు చేసి, సుకేతుడు తిరిగి ఐశ్వర్యాలు పొందినట్లు ఐతి హాసికాధారం. దుర్గ, లక్ష్మి, సరస్వతిలో ఒక్కొక్క దేవిని మూడేసి దినాలు పూజించే ఆచారం ఉంది. తొమ్మిది రోజులు పూజించడానికి వీలు కాకుంటే మహా నవమి అని, సరస్వతి పూజా దినం అని ఆయుధ పూజ దినమని, మరునాడు విజయ దశమి జరుపుకోవడం సంప్రదాయ సిద్ధంగా వస్తున్నది.

రామ కిష్టయ్య సంగనభట్ల

# విద్యార్థుల ఆత్మహత్యలు అరికట్టాలి

విద్యార్థి శక్తి జాతీయ శక్తి విద్యార్థులు భవిష్యత్తు మానవ వన రులు. జాతీయ అభివృద్ధిలో బహుముఖ పాత్రను పోషించే విద్యార్థులు బలన్మరణాలకు పాల్పడటం జాతికి తీరని నష్టం. ఒకవైపు దేశంలో రైతుల ఆత్మహత్యలు మరోవైపు విద్యార్థుల ఆత్మహత్యలు సమాజానికి సవాలుగాపరిణమించాయి. ఫలితంగా శ్రామిక మార్కెట్లో నైపుణ్య వనరుల కొరత' శ్రామిక కొరత ఏర్పడి ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శీఘ్రతర ఆర్థికాభివృద్ధికి' సుస్థిర అభివృద్ధికి అవరోధం ఏర్పడుతుంది. ఆర్థిక వ్యవస్థలో అనేక సమస్యలకు దారి తీస్తుంది. పోలికత్వం ర్యాంకుల తత్వం కుటుంబ సమస్యలు ర్యాంకుల్లో పోలిక పోటీ తత్వం చదువుల్లో పెరుగుతున్న ఒత్తిడి 'ప్రేమ వ్యవహారాలు 'పోలికత్వం 'ఆత్మన్యూనత లక్ష్యాన్ని సాధించలేమనేబాధ' విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడానికి ప్రధాన కారణాలు. జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో అధ్యయనాలు గమనిస్తే దేశంలో ప్రతి గంటకు ఒకరు లేదా ఇద్దరు యువత ఆత్మహత్య చేసుకుంటు న్నారని'వీరిలోమెజార్టీ చదువుకుంటున్నటువంటి ఉన్నత విద్య ఆర్జించే విద్యార్థులు ఉండడం గమనార్హం .డిప్రెషన్- కుంగుపాటు వివిధ కారణాలతో తీవ్ర ఒత్తిడికి గురై "డిప్రెషన్ "లోకి వెళ్లి కుంగుబాటు కారణంగా విద్యార్థులు మరణిస్తున్నారు.

**జాతీయ క్రైమ్ రికార్డులు విద్యార్థుల ఆత్మహత్యలు**

జాతీయ క్రైమ్ రికార్డుల ప్రకారం నాలుగేళ్లలో దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు 33 శాతంపెరిగాయి .దేశవ్యాప్తంగా 2017 'లో 9'905 విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. 2020 లో 12,526మందిఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2021 వచ్చేసరికి 13 '089 మందికి చేరింది. ఈ ఆత్మహత్యలకు ప్రధానకారణం ఒత్తిడి' డిప్రెషన్ ప్రధాన పాత్ర పోషించాయని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. 18-30 ఏళ్ల లోపు యువతలో పెరిగిన ఆత్మహత్యలు దేశంలో 2021లో 18 ఏళ్లలోపు యువత 10' 730 మంది బలవన్మరణాలకు పాడినట్లు ఎన్ 'సి 'బి అంచనాలు తెలుపు తున్నాయి .వారిలో 864 మంది పరీక్షల్లో ఫెయిల్ అయినందుకు చనిపోయారు. 18 ఏళ్ల నుంచి 30 ఏళ్ల లోపు వారు 56' 529 మంది ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల్లో 8 శాతం మంది విద్యార్థులు ఉన్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. విద్యార్థుల్లో డిప్రెషన్ కు కారణాలు 1)అస్థిరమైన ఆలోచనలు 2)జీవితంలో లక్ష్యాన్నినిర్ణయించుకోకపోవడం3)రిలేషన్షిప్స్(ప్రేమవిఫలమై గొడవలు కావడం) 4) సరిగా చదవకపోవడం 5)పరీక్షల్లో ఫేల్ అవ్వడం. 6) చదువుకుంటే ఉద్యోగం వస్తుందో రాదో అన్న ఆందోళన 7)కుటుంబం' బంధువుల నుంచి చదువుపై ఒత్తిడి 8)భవిష్యత్తుపై మదన పడుతుండటం 9)అనారోగ్యం 10. పాలకుల తప్పుడు నిర్ణయాలు, 11. పేద, ధనికుల మధ్య వ్యత్యాసం 12. అత్యాశ కలిగి ఉండటం,13.కుల, మృతి బేధాలు, 14. వికలాంగ త్వం, 15. సాధ్యంకాని కోరికలు పెట్టుకోవడండిప్రెషన్ లక్షణాలుడిప్రెషన్ వచ్చినప్పుడు ఎవరితో కలవకుండా ఒంటరిగా ఉండటం. సరిగా నిద్ర లేకపోవడం' సరిగా. తినకపోవడం 'చిన్న విషయాలకు ఎక్కువగా ఒత్తిడికి గురి కావడం. మనసులో తెలియని ఆందోళన' చిన్న విషయాలకు భయపడటం లక్షణాలు గుర్తించవచ్చు' విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకరస్థాయికి చేరాయి దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు తీవ్ర ఆందోళనకర స్థాయికి చేరాయి.

విద్యార్థులఆత్మహత్యలు జాతీయ సాధారణ రేటుకు రెండింతలు నమోదు అవుతున్నాయి. విద్యార్థులు' విద్యార్తినుల్లో ఆత్మహత్యలు దాదాపు సమానంగాఉండటం గమనార్హం. జాతీయ నేర గణాంక రికార్డుల బ్యూరో (ఎన్' సి '' ఆర్ 'బి) నివేదిక ఆధారంగా ఇంటర్నెట్ క్రైమ్ కంప్లైంట్ సెంటర్ 'ఐసి3 అనే స్వచ్ఛంద సంస్థ విద్యార్థుల ఆత్మహత్యలు భారత్ ను వణికిస్తున్న - మహమ్మారి పేరిట చేసిన అధ్యయన వివరాలు ఇటీవల వెల్లడించడం జరిగింది.( ఐ సి3) స్వచ్ఛంధ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ఉన్నతపాఠశాలలో వాటినిర్వాహకులు ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వంతో పాటు సలహాలు సూచనలు ఇస్తూ ఉంటుంది. ఈ సంస్థ అధ్యయనం ప్రకారం రెండు దశాబ్దాలుగా మనదేశంలో సాధారణ ఆత్మహత్య రేటు 2 శాతం నమోదైయిందని. అయితే విద్యార్థుల ఆత్మహత్యలు రేటు 4 శాతం ఉండటం ఆందోళనకరం అని వీరి ఆత్మహత్యలు ఈ స్థాయిలో ఉండటం ఆందోళన కలిగిస్తుంది. విద్యార్థుల ఆత్మహత్యలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మానవ వనరుల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. భారీగాపెరిగిన బలన్మరణాలు ముఖ్యంగా గత రెండుదశాబ్దాలుగా బలవన్మరణాలు భారీగా పెరుగుతున్నాయి. 2022లో విద్యార్థుల మొత్తం ఆత్మహత్యల్లో బాలలు/ యువకులవి 53% ఉన్నాయి. 2021 2022వ మధ్య వీరివి 6శాతం తగ్గగా విద్యార్థినుల ఆత్మహత్యలు 7 శాతం పెరిగాయి. గత దశాబ్ద కాలంగా 0- 24 ఏళ్ల మధ్య వయసున్న వారి జనాభా 58.20 కోట్ల నుంచి 58 .10 కోట్లకు తగ్గింది. ఇదే సమయంలో విద్యార్థుల ఆత్మహత్యలు 6'654 నుండి 13'044 కుపెరిగాయి. మహారాష్ట్ర' తమిళనాడు 'మధ్యప్రదేశ్ రాష్ట్రాలు మొదటి మూడు స్థానాలు ఉన్నాయి. తరుచూ వార్తలు ఉండే రాజస్థాన్ మాత్రం 10వ స్థానంలో నిలిచింది. మొత్తం ఆత్మహత్యల్లో 29 శాతం దక్షిణాది రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో జరిగినట్లు సర్వేలో వెల్లడైంది. కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటు డిప్రెషన్ కు గురైన విద్యార్థులు కౌన్సిలింగ్ సహాయ కేంద్రాల ద్వారా రోజు వారి జీవితంలో మార్పులు చేసుకోవచ్చు జీవనశైలిలో మార్పుజీవనశైలిలో మార్పు పొద్దున్నే లేచి ధ్యానం చేయడం ఏదో ఒక ఆక్టివిటీ చేయడం ఒక రోజు ఏం చేయాలనే అంశాల జాబితా తయారు చేసుకోవడం. ఖాళీగా ఉండకుండా చూడడం. ఆత్మహత్యలకు సంబంధించిన ఆలోచనలు అదుపులో పెట్టుకోవడం. ఆత్మహత్యల కోరిక వచ్చినప్పుడు దాన్ని మళ్లించడానికి ఏదో పని చేయడం. స్నేహితులకు ఫోన్ చేయడం. వ్యాయామం చేయడం మొదలగు వాటి ద్వారా డిప్రెషన్ నుండి బయటపడవచ్చు. సామాజిక సాంస్కృతిక కార్యక్రమాల్లో క్రియాశీలక భాగస్వామ్యాన్ని పొందడం. క్రీడలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో భాగంగా ప్రతి విద్యా సంస్థలో క్రీడలను తప్పనిసరి పాఠ్యాంశంగా చేర్చాలి .క్రీడల్లోవిద్యార్థులు భాగస్వాములయ్యేవిధంగా ప్రోత్సహించాలి. క్రీడల్లో పాల్గొనడం ద్వారా పోటీస్ఫూర్తి ' ఆత్మస్థైర్యం లక్ష్యసాధన కాంక్ష చదువు పట్ల శ్రద్ధ పట్టుదలను బలోపేతం చేస్తుంది. సమిష్టి తత్వం 'సంఘటన కాంక్ష సోషల్ లైఫ్ అలవడుతుంది. క్రీడలువిద్యార్థులఆత్మహత్యలను నివారించడంలో దోహదపడతాయి. మహనీయుల చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి మహనీయుల 'చరిత్ర వారి జీవిత విశేషాలను విద్యార్థులకు పాఠ్యాంశంలో ప్రవేశపెట్టి విద్యార్థుల్లో భవిష్యత్తు గమ్యంధ్యేయంనిర్ధారించుకునే వాతావరణాన్ని సృష్టించి లక్ష్యసాధనకు కృషిచేసే విధంగా పురికోలిపి దృఢమైన సంకల్పం మానసిక భావనవిద్యార్థుల్లో పెంపొందించే విధంగా వారానికి ఒకసారి విద్యాసంస్థల్లో స్వాతంత్ర సమరయోధుల చరిత్ర వారి జీవిత గాథలు సంఘటనలపై ఉపన్యాసాలు ఏర్పాటు చేయాలి. సామాజిక మానవీయ శాస్త్రాల అధ్యయనం ప్రభుత్వం న్విద్యా సంస్థల్లో సామాజిక మానవీయ శాస్త్రాల అధ్యయనాన్ని ప్రవేశపెట్టాలి. సమాజ ఆర్థిక సమస్యల పై అవగాహన ఏర్పడి సామాజిక బాధ్యత ఇనుమడిస్తుంది. విద్యా సంస్థల్లో మానవీయ విలువలు ఆధ్యాత్మికత నాగరికత సంస్కృతి పర్యావరణ రక్షణ తప్పనిసరి పాఠ్యాంశంగా చేర్చాలి. మార్కుల పోటీతో పిల్లలపై ఒత్తిడి తేవద్దుమార్కుల పోటీలో గెలవలేక కుటుంబం సమాజం నుంచి ఒత్తిడి భరించలేక విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటుండట తీవ్ర దిగ్భ్రాంతికరం .విద్య అనేది ప్రతి ఒక్కరిలో దాగి ఉండే సహజ సిద్ధమైన మేధాశక్తిని వెలికి తీసేలా ఉండాలి .కానీ తీవ్రమైన పోటీ తత్వంతో వారి సామర్థ్యాన్ని అణిచి వేసేలా ఉండకూడదు. మన పిల్లలు పూర్తిస్థాయిలో వికసించి తమకి ఇష్టమైన భిన్న రంగాల్లో ముద్ర వేసినప్పుడే గొప్ప దేశాన్ని నిర్మించగలరు. సమాజము' తల్లిదండ్రులు' విద్యా వ్యవస్థ' విద్యపై తమ దుక్కోణాన్ని మార్చుకోవాలి. కౌన్సిల్ కేంద్రాలు ఏర్పాటు2009లో తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సమయంలో విద్యార్థులు చదువుకు దూరమై తీవ్ర ఒత్తిడికి గురైనారు భవిష్యత్తుపై ఆందోళన చెందుతూ ఆత్మహత్యలకు యత్నించారు. ఆ సమయంలో విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఆత్మహత్యల ఆలోచన నుంచి బయటపడేట్లు కౌన్సిలింగ్ సెంటర్ కృషి చేసింది. కొన్ని వేల మందికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి ఆలోచనలు మార్చడం జరిగింది. నూతన విద్యా విధానం సంస్కరణలుకేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానంలో విద్యార్థి లో నిగూడమైన ప్రతిభను వెలికి తీసే ఉత్సావంతమైన వాతావరణాన్ని కల్పించే బోధన అభ్యసన పద్ధతుల్లో సమూల సంస్కరణలు ప్రవేశ పెట్టాలి. పాఠ్యాంశాల్లో పాజిటివ్ ఆలోచనలు కలిగించే పాఠ్యాంశాలు పెట్టాలి. విద్యతోపాటు ఉపాధి కలిగించే పనులు నేర్పిస్తూనే వేతనాలు అందించాలి. విలువలు బోధన చేయాలి. భవిష్యత్తులో ఉపయోగపడే అంశాలు బోధించాలి. విద్యార్థి దశలో కూడా బతుకు భరోసా కలిగించాలి. అన్ని విద్యాలయాల్లో క్రీడలు, వ్యాయామం ఉండాలి. ప్రతి విద్యార్థికి శ్రమ జీవనం అలవాటు పడేవిధంగా శిక్షణ ఇవ్వాలి. దేశవ్యాప్తంగా ఒకే విద్యావిధానం అమలు చేయాలి. ప్రభుత్వ, ప్రైవేట్ అని తేడా ఉండొద్దు. ఖర్చులతో పేదరికంతో ఆత్మన్యూనతకు గురై ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలెన్నో. పేదవారికైనా, ధనవంతులకైనా ఒకే విద్యావిధానం ఉండాలి. విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలి. ప్రైవేట్ ఉండరాదు. విద్యార్థులసర్వతోముఖాభివృద్ధి కేంద్రంగా విద్యాసంస్థలు విద్యార్థులసర్వతోముఖాభివృద్ధి కేంద్రంగా విద్య బోధన పాలన వ్యవస్థలో సమగ్ర సంస్కరణలకు చేపట్టాలి. విద్యాసంస్థల్లో క్రీడాప్రాంగణాలు' లైబ్రరీ 'సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించే కార్యాచరణ ప్రణాళికలను ప్రభుత్వాలు ప్రవేశపెట్టాలి. యువతలోనైపుణ్యాభివృద్ధి ఉపాధిదోహకనూతన కోర్సులను ప్రవేశపెట్టాలి. ఆత్మహత్యలు వద్దు ఆత్మస్థైర్యమే ముద్దు..అనేది విద్యార్థుల జీవన శైలి కావాలి.

నేదునూరి కనకయ్య

# నవనవోన్మేష దీప్తి - నవరాత్రి

"కాలం పరమేశ్వర స్వరూపం" అంటుంది 'ఆర్షధర్మం'. పరమేశ్వరునికి మహాకాలుడు అనే నామాన్నీ ఇచ్చింది ఆ ధర్మం. అర్ధనారీశ్వరునిగా తన శరీరంతోబాటు కాలానికి ప్రమాణమైన 'రోజు' లో కూడా సగభాగాన్ని తన అర్ధాంగికి ఇచ్చాడా దేవదేవుడు."రుద్రోదివ ఉమారాత్రిః తస్మై తస్యై నమో నమః ". శివుడు పగటి భాగమైతే పార్వతి రాత్రి స్వరూపిణి. పగలంతా పరమే శ్వరుడు ప్రసాదించిన చైతన్యంతో తలమునకలుగా తమ తమ దినచర్యలలో శ్రమించి అలసిన ప్రాణులను రాత్రి జగన్మాతయైన పార్వతీదేవి చుక్కల నీలి దుప్పటి కింద చల్లగా నిద్రింపజేసి సేద తీరుస్తుంది. మహాకాలుని అర్ధాంగి, కాలస్వరూపిణి అయిన ఆ తల్లికి" మహాకాళి" అనే పేరు అందుకే వచ్చిం ది. పగటి స్వరూపుడైన శివుడు ధవ ళాంగుడు (తెల్లనివాడు). రాత్రి స్వరూ పిణియైన పార్వతి శ్యామల(నల్లనిది). ఎల్లప్పుడూ తన బిడ్డలకు ఆపద లు రాకుండా, ఒకవేళ ఆపదలు కలిగి తే వాటిని తొలగిస్తూ కాచుకోవడం మాతృధర్మం. అందుకే ఆధివ్యాధులు, కరవుకాటకాలూ ప్రబలే అవకాశమున్న "యమదంష్ట్రికలు" గా పేరొందిన శరదృతు రోజులలో బిడ్డలను రక్షించుకొనే లక్ష్యంతో ఆశ్వయుజ శుద్ధపాడ్యమి నుండి విజయదశమి వరకూ, అంటే తొమ్మిది రాత్రులు, పది పగళ్ళు నవశక్తి రూపాలతో వెలిసి పూజలందుకొంటుం ది ఆ తల్లి. ఆమె ఒడిలో లోకులు హాయిగా నిదురించే కాలమే రాత్రి. ఆయురారోగ్య సంపదలనిచ్చే రాత్రులే శరద్రాత్రు లు. పిండి ఆరబోసినట్లుగా వెన్నెలలు విరిసే శారద రాత్రులు, సాధకుల హృదయం సులభంగా ధ్యానమగ్నమయ్యేందుకు అనుకూలమైన వేళలు. 'నవ' అంటే తొమ్మిది. ఇది పూర్ణసంఖ్య. నవరాత్రుల దేవీపూజ పరిపూర్ణమైన జ్ఞానానందాన్ని, అమ్మవారి సంపూర్ణ కరుణా కటాక్షాన్నీ ప్రసాదిస్తుంది. 'నవ' అంటే క్రొత్త అనికూడా అర్థం ఉంది. ఆశ్వయుజ మాసానికి ఆ పేరు రావడానికి కారణం ఆ నెలలో పున్నమి నాడు అశ్వనీ నక్షత్రం ఉండడమే. 'అశ్వని' నక్ష త్రాలలో మొదటిది కనుక నక్షత్రగణన ప్రకారం చూస్తే ఆశ్వయుజ మాసంతో క్రొత్త సంవత్సరం మొదలవుతున్నట్లే ! ఈ క్రొత్త సంవత్సరాన్ని అమ్మ దీవెనల తో ప్రారంభించడం శుభకరం. " నవో నవో భవతి జాయమానః". నిత్యనూతనుడైన పరమేశ్వరుడు నవ స్వరూపు డు. రాత్రి దేవీరూపం. నవరాత్రి అంటే శివశక్తులిద్దరి ఆరాధన. శారద అంటే సరస్వతీదేవి. శారదరాత్రులు బుద్ధివికాసానికి తోడ్పడే వేళలు. 'రాత్రి' అంటే రోజులో సగభాగం అనే కాదు. అది తిథి వాచకంకూడా ! "రాత్రి శబ్దస్య తిథి వాచకత్వాత్" అని ఒక నిర్వచనం. దీని ప్రకారం నవరాత్రు లంటే తొమ్మిది దినాలని అర్థం. "యానిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ". అందరికీ ఏది రాత్రో అది యోగికి పగలు. అందరికీ ఏది పగ లో అది యోగికి రాత్రి. రాత్రింబవళ్ళనే భేదం లేకుండా నిత్యజాగరూకత కల్గి, అంతర్ముఖులై, ఆ దేవీ తత్వాన్ని ఆవి ష్కరించుకోవడమే శరన్నవరాత్రుల ఆంతర్యం. (శక్తిపూజ ప్రధానమైనందు వలన). వీటినే దేవీ నవరాత్రులని కూడా అంటారు. " దీవ్యతే క్రీడతి ఇతి దేవీ". ప్రపం చాన్ని సక్రమంగా నిర్వహించడమన్న బృహత్కార్యాన్ని లీలాజాలంగా ఒక ఆటలాగా సాగిస్తున్న శక్తిస్వరూపిణి ఆ తల్లి. అందుకే ఆమెను 'దేవీ' అన్నారు. ఆమె ప్రీతి కొరకు నవరాత్రులపాటు చేస్తున్న ఉత్సవాలే 'దేవీ నవరాత్రులు'. దేవిని శరణుపొందిన వారికి ఏ విపత్తు లూ రావు. జగన్మాతకు విజయ, అపరాజిత అనే పేర్లుకూడా ఉన్నాయి. ఆమెను శరణు పొందినవారికి సర్వత్రా జయ మే కలుగుతుంది. శ్రీరాముడు రావణ సంహారానికి ముందు దుర్గాదేవిని పూజించాడనీ, పాండవులు తేజస్తత్త్వమున్న శమీవృక్షంపైన ఆయుధాలుంచి శక్తిని పూజించారనీ, ఈ రెండు సంఘటనలూ శరన్నవరాత్రులలోనే జరిగాయనీ, అందువల్లే వారికి విజయం లభించిందనీ పురాణ వచనం. పురుషుల వలన సంహరించబడ కుండా బ్రహ్మచే వరం పొందిన మహిషా సురుడనే రాక్షసుని వధించి, లోక రక్షణ చేయడంకోసం ఆవిర్భవించిన దుర్గాదేవికి జయ, విజయ అనే వారు చెలికత్తెలు. తమోగుణం, జడత్వం, అహంకారాలకు మహిషం(దున్నపోతు) ప్రతీక. అటువంటి మహిష శిరము, మానవ శరీరంతో ఉన్న మహిషుడు దుర్గుణాలను, ఆసురీ గుణాలను తల కెక్కించుకొన్న మూఢమానవులకు సంకేతం. దైవీగుణాలతో అసురీ గుణాల ను నిర్జించి దైవత్వమందడమే మహిషాసుర మర్దనంలోని ఆంతర్యం. కాళికాదేవి రెండు కుడిచేతులలో అభయ, వరద ముద్రలను, రెండు ఎడ మ చేతులలో ఖండించబడిన మహిషు ని శిరస్సును, ఖడ్గాన్ని ధరించి కనిపిం చడంలోని ఆంతర్యాన్ని రామకృష్ణ పరమహంస చక్కగా వివరించారు. "ఆమె కుడిభాగం రక్షణ, ఎడమభాగం శిక్షణల కు సంకేతాలనీబీ శిష్టరక్షణ, దుష్టశిక్షణ లు ఆమె ధర్మాలనీబీ శాంతం, భయానక ములు రెండూ ఆమె రూపాలేననీబీ ద్వంద్వాతీతయైన ఆ శక్తిని ఉపాసించే వారికి ఎనలేని బ్రహ్మానందం స్వంతమ వుతుందనీ ఆయన వివరణ. స్కాందపురాణం ఇలా అంటుంది: " దుర్లభం సర్వ జంతూనాం దేవీపూజా ఫలాధికా/ దుర్గా, లక్ష్మీ, మహాదేవ్యాః పూజనీయః ప్రయత్నతః/ ఆశ్వయుజా స్మీ సంప్రాప్తే ప్రతిపచ్ఛుభవాసరే/ తదారభ్య ప్రయత్నేన నవరాత్రౌచ పూజయేత్ ". ఆశ్వయుజ శుద్ధ పాడ్య మి మొదలుకొని తొమ్మిది రాత్రులు దుర్గ, లక్ష్మి, సరస్వతులను పూజించా లి. ఆ పూజ సమస్త శుభ ఫలితాలను మిక్కిలిగా ఇస్తుంది. పుణ్యాత్ములకే కా క అందరికీ ఆ పూజ చేయను వీలు ప డదు. తొమ్మిది రోజుల ఈ పూజకు అం కురార్పణ, కలశస్థాపన, ఆశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు జరుగుతుంది. తొ మ్మిది రోజులు తొమ్మిది రూపాలతో బీ నవవిధ నైవేద్యాలతో బీ పూలు, గాజు లు, పసుపు కుంకుమల వంటి సౌభా గ్య ద్రవ్యాలతో, అమ్మను శ్రద్ధాభక్తులతో ఆరాధించాలి. కుమారీ పూజ, సువాసి నీ పూజలను చేస్తూ స్త్రీ శక్తులను ఆరాధించాలి. దురలవాట్లకు, మద్యమాం సాలకూ దూరం ఉండాలి. పదవ రోజు, అంటే, విజయ దశమినాడు (సంధ్యా సమయంలో దశమి తిథి ఉన్న సుమూహార్తాన్ని విజయ అంటారు) సాయం త్రం అమ్మవారిని శమీ వృక్షం వరకు పల్లకీలో వైభవంగా, నగర సంకీర్తనం చే స్తూ, ఊరేగించాలి. శమీపత్రిని ఆత్మీయులతో పంచుకొని శుభాశీస్సులు అందుకోవాలి. ఈ విధంగా చేస్తే "సర్వ రోగోప శమనం, సర్వోపద్రవ నాశనం/ శాంతిదం సర్వకష్టానాం నవ రాత్రవ్రతం శుభం"..... శారీరక మానసిక రోగాలన్నీ ఉపశమించి, సకల ఉపద్రవాలూ శాం తించి, సకల ఆపదలూ తొలగి పోతా యని స్కాందపురాణం చెప్పింది. దేవీ అనుగ్రహాన్ని పొందడానికి, తద్వారా విశ్వశాంతిని సాధించడానికి, ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలి.

గొల్లాపిన్ని సీతారామ శాస్త్రి





## స్వర్ణముఖి నది ఉప్పొంగితే...

# దర్గా మిట్ట గల్లంతే

### కాలు జారితే... కైలాసమే
### ప్రమాదకరంగా స్వర్ణముఖ నది కరకట్ట

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వర క్షేత్రం ఎంతో ప్రసిద్ధి చెందినది.ఇక్కడ రాహు కేతు పూజలకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నది.దేశ విదేశాల నుంచి పూజలు చేయించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. అలాంటి క్షేత్రంలో స్వర్ణముఖి నది చారిత్రాత్మకంగా ఎంతో ప్రసిద్ధి చెందినది.పురాణాల్లో కూడా అగస్త్య మహర్షి తపస్శక్తితో ఈ స్వర్ణముఖి నది పురాణాల్లో ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. అలాంటి ప్రసిద్ధమైన స్వర్ణముఖి నది ఒడ్డున గత ప్రభుత్వంలో కోట్ల రూపాయలు వెచ్చించి స్వర్ణముఖి నది కరకట్టను నూతనంగా హొటల్ 'రివర్ వ్యూ' నుంచి 100 వసంతాల రామ-సేతు వంతెన వరకు గత ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయలు వెచ్చించి కరకట్ట నిర్మాణ పనులు చేపట్టారు. అయితే లోతట్టు ప్రాంతమైన దర్గామిట్టను దృష్టిలో ఉంచుకోకుండా కరకట్టను నిర్మించారు.అయితే ఈ కరకట్ట కన్నా ఎత్తుగా ఎర్రమట్టి గ్రావులతో రోడ్డు నిర్మించారు. ఉదయం-సాయంత్రం వేళల్లో పట్టణ వాసులు,భక్తులు శ్రీకాళహస్తీశ్వర స్వామి గుడిని వీక్షించేందుకు వస్తూ ఉంటారు, అలాంటి కరకట్టపై ప్రజలకు కాలు జారితే కైలాసమే అన్నట్లుగా రక్షణ కరువైంది. స్వర్ణముఖి నది హారతులు జరిగేటప్పుడు భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని త్రిశూల స్నానాన్ని వీక్షిస్తూ ఉంటారు. కరకట్ట గోడ తక్కువ ఎత్తులో ఉన్నందున భక్తులు,పట్టణ వాసులు పలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. తుఫాన్లు వరదలు సంభవించినప్పుడు కూడా ప్రజలకు ప్రమాదాలు సంభవించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కరకట్టను ఎత్తు పెంచాలని, భక్తులు ప్రమాద భారీనా పడకుండా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## శ్రీకాళహస్తి...

# వైసిపి పాపాలను తవ్వుతున్న ఆజాద్

### గోపురాల దుకాణాలపై దృష్టి
### వ్యాపారాలు చేస్తున్న ఉద్యోగులపై నిఘా
### గోశాల ఏఈఓ ధనపాల్ సస్పెన్షన్



**శ్రీకాళహస్తి ,అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవో శీలం సూర్య చంద్రశేఖర ఆజాద్ పరిపాలనపై తన దృష్టి పెట్టారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో జరుగుతున్న నిర్లక్ష్యం, అక్రమాలు, అవకతవకలపై దృష్టి సారించారు. గత 20 ఏళ్లుగా ఆలయంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఏఈవో ధనపాల్ పై బుధవారం సస్పెన్షన్ వేటు వేశారు. గోశాల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు సస్పెండ్ చేయడం జరిగింది. అంతేగాకుండా వైసిపి పాలనలో నాలుగు గోపురాల వద్ద దుకాణాలు ఏర్పాటు చేయడం... కాంట్రాక్టు ఉద్యోగి గంగాధరం భార్య పేరుతో దుకాణాలు ఉండడాన్ని ఈవో నిర్ధారించారు. రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఎవరైనా టెండర్లలో పాల్గొన కూడదు. ఆలయంలో వ్యాపారాలు చేయకూడదనే నిబంధన ఉంది. ఈ నిబంధనను అతిక్రమించి ఒక ఉద్యోగి భార్య పేరుతో దుకాణాలు ఏర్పాటు చేయడం... విక్రయిస్తున్న సరుకులపై కూడా ఆయన నిఘా పెట్టారు. గతంలో దేవస్థానం పచ్చగడ్డి, పిడకలు, విభూది విక్రయించేది. అయితే 4 గోపురాల వద్ద దుకాణాలు ఏర్పాటు చేసిన తర్వాత ప్రైవేట్ వారికి అప్పగించడాన్ని కూడా ఈవో గుర్తించారు. అంతేగాకుండా ఆ దుకాణాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పసిగట్టారు. వైసిపి నాయకులతో అంటకాగిన ఈవోలు... అధికారులు... సిబ్బంది ఈ నిబంధనలను పట్టించుకోలేదు. సోషల్ మీడియాలో, కొన్ని పత్రికల్లో వీటిపై అభ్యంతరాలు వచ్చినా ఎవరూ స్పందించలేదు. ఇటీవలే ఈవోగా అదనపు బాధ్యతలు తీసుకున్న చంద్రశేఖర ఆజాద్ ఒక్కొక్కటిగా ప్రక్షాళన చేస్తున్నారు.పరిపాలనను గాడిలో పెట్టడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. ఆయన ప్రయత్నాలు ఎంతవరకు సఫలం అవుతాయో... తిరిగి రాజకీయ ఒత్తిళ్లు వస్తాయో తెలియదు కానీ అధికార పార్టీ నాయకులు చేయాల్సిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించడం సంతోషించాల్సిన విషయం. అంతేగాకుండా గత వైసిపి పాలనలో జరిగిన ఇంజనీరింగ్ పనులపై కూడా ఆయన దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక అధికారి జ్ఞాన ప్రసూన సదన్ లోని ఒక ఒక గదిని శాశ్వతంగా నివాసం ఏర్పరచు కోవడం... అద్దె చెల్లించక పోవడం... ఇటీవలే ద్వారకా తిరుమల ఆలయానికి బదిలీ కావడం జరిగింది. ఆ అధికారి హయాంలో జరిగిన పనులపై కూడా దృష్టి సారిస్తే ఎన్నో అక్రమాలు బయట పడే అవకాశాలున్నాయి.

## సప్తగిరి కళాశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**హిందూపురం, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** పట్టణంలోని సప్తగిరి కళాశాలలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్ర సమరంలో ఎన్నో పోరాటాలు చేసి బ్రిటిష్ వారిని తరిమికొట్టి మనకు స్వాతంత్రాన్ని సంపాదించడంలో ప్రాణాలకు తెగించి పోరాడారన్నారు. కళాశాల ఏవో గంగిరెడ్డి మాట్లాడుతూ మహాత్మ గాంధీ పాటించిన అహింసా విధానాన్ని విద్యార్థులందరూ పాటించాలని సూచించారు. అదేవిదంగా ఎన్ఎస్ఎస్ పీవోలు పార్థసారథి, కేశవరెడ్డి, అధ్యాపకులు మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తపాలా కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి



**హిందూపురం, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో హెడ్ పోస్ట్ మాస్టర్ మార్కండేయ ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెడ్ పోస్ట్ మాస్టర్ మార్కండేయ మాట్లాడుతూ అహింసా అనే ఆయుధాలతో భారతీయులను స్వతంత్ర సమరయోధులుగా తయారుచేసి రవి అస్తమించ బ్రిటిష్ సామ్రాజ్యపాలనకు చరమ గీతం పాడిన మహా మనిషి గాంధీజీ అని ని కొనియాడారు.బాపూజీ చూపిన సత్యం, అహింస మార్గాలు భావితరాలకు బంగారు బాటగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలను ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలి



**హిందూపురం, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** సూర్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదర్శ్ గావ్ యోజన కింద ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తారు. హిందూపురం ప్రాంతంలోని గుడ్డంపల్లి గ్రామంలో డస్ట్‌బిన్ పంపిణీ కార్యక్రమం, పాలిథిన్ ఉచిత ప్రచారం కింద బ్యాగ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోళ్ళాపురం సర్పంచ్ దేవరాజు, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ్, శివాలయ చైర్మన్ చంద్రశేఖర్, సూర్య రోష్ని లిమిటెడ్ ప్లాంట్ హెడ్ అఖిలేష్ సింగ్, సీసీవో మాణిక్ పాటిల్ జీ గోపాల్ జీ, బాబుజీ, గ్రామ ప్రజలు హాజరయ్యారు. చిన్న చిన్న విషయాలను మెరుగుపరుచుకోవడం ద్వారా పరిశుభ్రతను ఎలా అలవర్చుకోవచ్చో, మన ఇంటి నుండి, ఆ తర్వాత గ్రామ సమాజం నుండి దేశం నుండి పరిశుభ్రతను ప్రారంభించాలని ఆదినారాయణ్ జీ గ్రామ ప్రజలందరికీ తెలిపారు. మన చుట్టూ చెత్త వేయకూడదని, దీని వల్ల మనకు రోగాలు వస్తాయని, అందుకే మన చుట్టూ పరిశుభ్రత పాటించాలని పిల్లల ద్వారా కూడా మాణిక్ పాటిల్ తెలిపారు.

## ప్రపంచం గర్వించే నేత గాంధీజీ...
### - టీడీపీ ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు



**హిందూపురం, అక్టోబర్ 02 (ఆంధ్రపత్రిక) :** ప్రపంచం గర్వహించే వ్యక్తిగా ఎన్నో ఆదర్శబావాలు కలిగి ఎన్నో సంస్కరణలు దేశానికి అందించి భారత దేశ ప్రజలచే మహాత్మ కొనియాడపడి, జాతిపిత గా ఖ్యాతి గడించిన ప్రజల మెచ్చిన నేత, బారత రత్న మహాత్మాగాంధీ అని, ప్రతి భారతీయులు హృదయాల్లో చిరస్మరణీయులయ్యారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఆయన దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని శాంతి, సహనం, అహింస మార్గం లో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు, ప్రతి భారతీయుల గుండెల్లో ఎప్పటికి నిలుచున్న చిరస్మరనీయులు మహాత్మాగాంధీ అని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.మహాత్మా గాంధీ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ నందు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు గాంధీజీ ఆశయాలు వర్థిల్లాలి అంటు నినాదాలు చేశారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చూపిన అహింసా మార్గం ఎందరికో ఆదర్శప్రాయం అయిందని పోరాట స్ఫూర్తి ఉద్యమాల తీరు దేశ సమగ్రాభివృద్ధి కోసం ఆయన వేసిన బాటలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజినప్ప, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జెపికే రాము, పట్టణ పార్టీ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**హిందూపురం, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని దండు రోడ్డు లోని రూప వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలను స్థానిక బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం బిస్కెట్లు, పండ్లు, దుప్పట్లను అందించడం జరిగింది. అనంతరం బిజెపి తిరుపతి జిల్లా ఇంచార్జ్ పిడి పార్థసారథి మాట్లాడుతూ విష్ణు వర్ధన్ రెడ్డి విద్యార్థి నాయకుడిగా తన ప్రస్థానము ప్రారంభించి గత 30 అనేక విద్యార్థి యువజన ప్రజా ఉద్యమాలలో పాల్గొని పార్టీకి మంచి పేరు తీసుకువచ్చారన్నారు. మునుముందు వారు మరింత ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్,జిల్లా కార్యదర్శి తిరుమలేశ్, సీనియర్ నాయకుల శంకర్ ,దివాకర్ నాయుడు ,బండి కిష్టప్ప,మోహన్,సునీల్ ,బద్రి,ఛాలెంజ్ రాముడు,ఓబిసి జిల్లా నాయకులు సద్లపల్లి కిష్టప్ప ,నరేష్ ,ఉదయ్ కుమార్ ,మణికంఠ, లక్ష్మి నారాయణ ,సురేష్,రామాంజి, నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం
### ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విఎన్ సత్యనారాయణ



**నందికొట్కూర్ అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విఎన్, సత్యనారాయణ, అల్వాల రామ్మూర్తి, నాగేశ్వరావు కోరారు, బుధవారం గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని రహదారిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆర్యవైశ్యులు ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసా మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెంచి బ్రిటిష్,పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని, ఆయన బోధనలు నేటికీ అనుసరణీయం, ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వేరే ఎవరు పర్యవేక్షించరు, మనకు మనమే వాటిని కాపాడుకోవాలని, ఆయన చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకం కావాలన్నారు, జాతిపిత చూపిన బాటను అనుసరిస్తూ, దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే మన ముందున్న కర్తవ్యం అనిపిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వీర బొమ్మ శ్రీనివాసులు, ప్రసాద్, పార్థసారథి, ఎల్ఐసి శ్రీనివాసులు, కల్కి శీను, గ్రంధి కృష్ణమూర్తి, జయ రామ కృష్ణ, ప్రవీణ్ కుమార్, సుబ్రహ్మణ్యం రాజేష్,మురళీధర్, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి సేవాదళ్, ఆ ఓప మిత్ర సంఘాలసభ్యులుపాల్గొన్నారు,

## శ్రీ సిద్ధరాజ దత్తాత్రేయ స్వామి ఆలయంలో
# ప్రత్యేక పూజలు



**తొట్టంబేడు, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** తొట్టంబేడు మండలంలోని రౌతు సూరమల గ్రామంలో వెలిసియున్న శ్రీ సిద్ధరాజా దత్తాత్రేయ స్వామి ఆలయంలో మహాలయ అమావాస్య పురస్కరించుకుని స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు బుధవారం నిర్వహించడం జరిగింది. ఆది గురువైన శ్రీ సిద్ధ రాజ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక హారతులు ఇవ్వడం జరిగింది. స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం శ్రీ గురు చరిత్ర పారాయణము, శ్రీ సిద్ధమంగళ స్తోత్రం పఠించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## అమ్మవారి వేషధారణలో శ్రీ చైతన్య విద్యార్థిని నక్షత్ర



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** శ్రీకాళహస్తి పట్టణంలోని ధర్మరాజుల గుడి సమీపంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు దసరా నవరాత్రి వేడుకలు పురస్కరించుకొని విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు.ఇందులో భాగంగా శ్రీ చైతన్య పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న ఎస్.నక్షత్ర అమ్మవారి వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు అభినందించారు.

## జాతి పిత మహాత్మ గాంధీకి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** శ్రీకాళహస్తి పట్టణంలోని దేవస్థానం వద్ద గల గాంధీ గారి విగ్రహాన్ని గత ప్రభుత్వం తొలగించగా కూటమి ప్రభుత్వం రాగానే శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అదే స్థలంలో గాంధీ విగ్రహ స్థాపన చేశారు.గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి బుధవారం నివాళులార్పించారు. ఈ కార్యక్రమ ంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి
# సంక్షేమ పథకాలు అందుతాయి
### కొణతనేరిగ్రామసభలో మండలపార్టీఅధ్యక్షులు గాలి మురళినాయుడు



**తొట్టంబేడు, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందుతాయని కొణతనేరిగ్రామసభలో మండలపార్టీఅధ్యక్షులు గాలి మురళినాయుడు అన్నారు. తొట్టంబేడు మండలం దిగువ కొణతనేరి గ్రామంలో సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు ఆధ్వర్యంలో గ్రామసభ బుధవారం నిర్వహించడం జరిగింది. గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయలు కొట్టి నివాళులర్పించడం జరిగింది. అనంతరం గ్రామసభలో గాలి మురళి నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ పని చేసుకోవడానికి వీలుగా జాబ్ కార్డులు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, వీలైనంత త్వరలో ప్రభుత్వం కల్పిస్తుందని గ్రామంలో ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు కోరారు. అనంతరం సర్పంచ్ బాలాజీ నాయుడు మాట్లాడుతూ పంటలకు ఉపయోగపడే, పంట కాలువలు, ఒరవ కాలువలు, పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జనమాల కాంతమ్మ , సచివాలయ సిబ్బంది అన్ని డిపార్ట్మెంట్లు అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ గాంధీ అడుగుజాడల్లో నడుద్దాం



**తొట్టంబేడు, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** ప్రతి ఒక్కరూ గాంధీ అడుగుజాడల్లో నడుద్దాం అని మండల వైసీపీ సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవ నాయుడు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి తరునాక్షి రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మునిరత్నం, మండల సీనియర్ పాత్రికేయులు మెహర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డోన్‌లో భారీగా కర్ణాటక మద్యం పట్టివేత

### స్కార్పియో వాహనం స్వాధీనం, నలుగురు వ్యక్తులు అరెస్ట్

### డోన్ డిఎస్పి శ్రీనివాస్ వెల్లడి



**డోన్, అక్టోబర్ 2 (ఆంధ్ర పత్రిక)** నంద్యాల జిల్లా డోన్ మండలంలోని దేవర బండ గ్రామ సమీపంలో బస్సు స్టేజి వద్ద బుధవారం గా తరలిస్తున్న కర్ణాటక మధ్యాన్ని పట్టుకొని స్కార్పియో వాహనంతో పాటు నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు డోన్ డి.ఎస్.పి శ్రీనివాస్ తెలియజేశారు. పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో సమావేశంలో డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడారు. కర్ణాటక మద్యం గురించి వివరాలు తెలియజేశారు. డోన్ మండలంలోని దేవర బండ గ్రామానికి చెందిన ఈడిగ రవి, ఈడిగ మధుశేఖర్ గౌడ్, మండలంలోని యు కొత్తపల్లి గ్రామానికి చెందిన షేక్ నడిపి హుస్సేన్ పీరా, షేక్ సాదిక్ భాష లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఒరిజినల్ ఛాయిస్ కు చెందిన 2112 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, ఏపి 26ఎఫ్ 8595 నంబర్ గల స్కార్పియో వాహనం, టీవీఎస్ ఎక్సెల్ స్కూటర్లను సీజ్ చేసినట్లు డోన్ డిఎస్పి శ్రీనివాస్ వివరించారు. కర్ణాటక మధ్యాన్ని పట్టుకున్న రూరల్ సీఐ సీఎం రాకేష్ , పోలీస్ సిబ్బందిని డి.ఎస్.పి శ్రీనివాస్ అభినందించారు.

## నేటి నుండి శ్రీ సుంకలా పరమేశ్వరి దేవి నవరాత్రుల ఉత్సవాలు



**దేవనకొండ,అక్టోబర్ 2 (ఆంధ్ర పత్రిక)** కొలిచిన వారికి కొంగు బంగారమై వెలిసిన శ్రీ సుంకలా పరమేశ్వరి విజయదశమి పండుగను పురస్కరించుకొని దేవీ నవరాత్రుల ఉత్సవాలను దేవనకొండ మండల కేంద్రంలో కొలువైన శ్రీ సుంకల పరమేశ్వరి ఉత్సవాలు అశ్వ యజమాసం పాడ్యమి నుండి (మూడవ తేదీ నుండి11 వ తేదీ వరకు) అష్టమి రోజున నవరాత్రి ఉత్సవాలు ముగుస్తాయని అమ్మవారు వివిధ రూపాలలో దర్శనమిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు,చిన్నారులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 28 మందికి దుప్పట్లు పంపిణీ



**కురిచేడు అక్టోబర్ 2 (ఆంధ్ర పత్రిక)** లయన్స్ క్లబ్ ఆఫ్ కురిచేడు ఆధ్వర్యంలో ఈరోజు కురిచేడు ప్రధాన కూడలిలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కేసులపల్లి కృష్ణయ్య హాజరయ్యారు. అందరూ మహాత్ముని అడుగుజాడల్లో నడవాలని జోన్ చైర్మన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లైన్స్ సభ్యులు పంచాయితీ కార్మికులు 28 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో లయన్ అధ్యక్షులు వివి రమణారావు ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కోశాధికారి పెండ్యాల ప్రసాదరావు సభ్యులు చలపతిరావు అల్లూరి నాగరాజు పోలేపల్లి లక్ష్మీనారాయణ ఎస్వీఎస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## గాంధేయ మార్గమే యువతకు శ్రీరామరక్ష



**చౌడేపల్లి,అక్టోబర్02(ఆంధ్రపత్రిక)** గాంధీయే మార్గమే యువతకు శ్రీరామరక్షని పలువురు అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అన్ని పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. స్థానిక గాంధీ వీధిలోని ఆయన విగ్రహం వద్ద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి. ఆర్యవైశ్య సంఘ నాయకులు బి కృష్ణమూర్తి, ఆంజనేయులు, మహేష్, నవత చంద్రశేఖర్ రెడ్డి, బద్రీనాథ్, రంగబాబు, మోహన, ప్రభాకర, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జెండా మహోత్సవం.



**గూడూరు అక్టోబర్02 (ఆంధ్రపత్రిక)** ప్రతి ఏటా నవరాత్రులు ముందు గూడూరు పట్టణంలో వైభవంగా జెండా పండుగ నిర్వహిస్తారు. మంగళ వారం గూడూరు పట్టణంలో మహాలయ అమావాస్య సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారి జెండా ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి వారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటి నిర్వాహకులు వారి వారి విధుల్లో మంగళ వాయిద్యాలు, తెనాలి బ్యాండ్తో, ఊరేగించారు.ప్రత్యేకంగా అలఘునాధ స్వామి దేవాలయం జెండా,, తూర్పు వీధి , కర్నాల వీధి , కోనేటి మిట్ట , గమళ్ల పాలెం , తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆర్చి లు , విద్యుత్ దీపంలంకరణ లు మిరుమిట్లు గొలిపాయి., ప్రశాంతంగా జెండా పండుగ జరిగింది. బేతల వేషాలు , అమ్మవారి వేషాలు , బ్యాండు మేళాలు , ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు విచ్చేశారు .పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశారు.

# విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే సహించేది లేదు: వామ పక్షాలు డిమాండ్



**గూడూరు అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక)** గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్లో మంగళ వారం విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటి రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ. ఐ.టి.యు.సి నియోజక వర్గ అధ్యక్ష , కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య , నారాయణ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కి బంగారు గుడ్డు పెట్టే బాతులాంటి గని విశాఖ ఉక్కు ను

కార్పొరేట్ కంపెనీకి కట్ట పెట్టాలని బి.జె.పి. ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఎంతోమంది కార్మికులు, ఎంతో కాలంగా పనిచేస్తూ లాభాల్లో పనిచేస్తున్న కంపెనీకి గనులు కేటాయించకుండా కృత్రిమ కొరత సృష్టించి అప్పుల్లోకి నెట్టి అమ్మేయాలనడం సరైనది కాదని పేర్కొన్నారు.విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అనే వినాదంతో విశాఖ ఉక్కును సాధించుకునే క్రమంలో జరిగిన పోరాటాల్లో దాదాపు 32 మంది పైగా చనిపోవడం జరిగిందని తెలిపారు. అంతమంది ప్రాణత్యాగం చేసి సాధించుకున్న, విశాఖ ఉక్కును ఆ పోరాటంతో సంబంధం లేనటువంటి బి.జె.పి. ప్రభుత్వం ఈనాడు అధికారంలో కి వచ్చి అమ్మతామంటే చూస్తూ ఊరుకునేది లేదని పేర్కొన్నారు. దానిని ప్రైవేటీకరణ కాని కుండా పోరాటాల ద్వారా నిలబెట్టు కొంటామని పేర్కొన్నారు.అనంతరం సి.పి. ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ ,సి.పి. ఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ , సి.పి. ఐ పట్టణ కార్యదర్శి కాలేషా లు మాట్లాడుతూ విశాఖ ఉక్కును రక్షించు కోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశ సంపదను కార్పొ రేట్లకు బీజేపీ ప్రభుత్వం దారా దత్తం చేస్తోంది అన్నారు. విశాఖ ఉక్కు కు ముడి సరుకు ను సొంత గనుల నుండి కేటాయించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలి అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటి కరణ ను కేంద్ర ప్రభుత్వం విరమించు కోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సి.పి. ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , సి.పి. ఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ , సి.పి. ఐ పట్టణ కార్యదర్శి కాలేషా, ఏ. ఐ. వై.ఎఫ్ జిల్లా నాయకులు సి.వి.ఎల్, చిల్లకూరు మండల కార్యదర్శి రవేష్, సీనియర్ నాయకులు శీనయ్య , బాబు , వెంకటయ్య, సి.పి.ఎం. సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, జిల్లా ఆటో కార్మిక సంఘం నాయకులు బి.వి.రమణయ్య, ఆర్. శ్రీనివాసులు, సి. ఐ.టి.యు నాయకులు శ్రీనివాసులు , సురేష్, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు పుట్టా శంకరయ్య , కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ,బి.చంద్రయ్య,టి. రామి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**గూడూరు అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక)** గూడూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పంటాశ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.మహాత్మా గాంధీ సత్యం, శాంతి, అహింస లే ఆయుధాలుగా చేసుకుని స్వాతంత్రం సాధించడంలో విజయం సాధించారని పేర్కొన్నారు., గాంధీజీ సేవలను కొనియాడుతూ గాంధీజీ ఆశయాలు సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వెపల్లి ఇంచార్జి పూల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వేమయ్య ,బీసీ సెల్ ప్రెసిడెంట్ బ్రహ్మయ్య, ఓబీసీ సెల్ నియోజక వర్గ ఇంచార్జి సుబ్బరామరాజు , ,నెహెమియా,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ స్వాతంత్రం కోసం అహింసా మార్గంలో పోరాటం చేసిన మహోన్నతుడు గాంధీజీ అని అతని ఆశయాలకు అనుగుణంగా ప్రజలందరూ నడుచుకోవాలని గూడూరు ఆర్యవైశ్య సంఘాల గౌరవాధ్యక్షుడు సోమిశెట్టి చెంచురామయ్య విజ్ఞప్తి చేశారు . గాంధీజీ జయంతి సందర్భంగా తిరుపతి జిల్లా గూడూరు పట్టణం బజారు వీధిలో ఉన్నగాంధీజీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘాల సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . గూడూరు పట్టణంలోని బజారు వీధిలో ఉన్న గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పించిన గూడూరు ఆర్యవైశ్య సంఘాల గౌరవ అధ్యక్షుడు సోమిశెట్టి చెంచురామయ్య మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా దేశంలోని ప్రజలందరూ గాంధీజీని గౌరవిస్తారని అలాంటి గాంధీ జయంతి ఘనంగా జరుపుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు .

గూడూరు పట్టణం బజార్ వీధిలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బీజేవైఎం నాయకులు స్వచ్ఛభారత్ నిర్వహించిన అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి భారతీయ జనతా యువమోర్చా బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు . ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మనోజ్ కుమార్ , బిజెపి జిల్లా కోర్ కమిటీ సభ్యుడు విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

గాంధీ జయంతి సందర్భంగా గూడూరు పట్టణం బజార్ వీధిలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి కృప చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు . మహాత్మా గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన చూపిన మార్గంలో నడుస్తామని ట్రస్ట్ సభ్యులు వ్యాఖ్యానించారు . అనంతరం పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .

## పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఉంటా

### గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్.



**గూడూరు అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక)**గూడూరు మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకు ఏదైనా సమస్య వస్తే వారి కుటుంబ సభ్యుడి లాగా ఆ సమస్యను పరిష్కరించేందుకు పాటుపడతానని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు . గాంధీ జయంతి పురస్కరించుకొని స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమం ముగింపు సభ గూడూరు పట్టణంలోని మున్సిపల్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేశారు . గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ముగింపు సభలో పాల్గొని ఇటీవల వరదలు సంభవించిన విజయవాడ నగరంలో ఉత్తమ సేవలు అందించిన గూడూరు మున్సిపాలిటీకి చెందిన 11 మంది కార్మికులకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పురస్కారాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు పట్టణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచే మున్సిపల్ కార్మికులను తాను కుటుంబ సభ్యులుగా భావిస్తానని ఎల్లవేళలా వాళ్లకి అండగా నిలుస్తానని పేర్కొన్నారు . మున్సిపల్ శాఖ కార్మికులు సిబ్బంది వారి ఉత్తమ సేవలను అందిస్తూ పట్టణ అభివృద్ధికి సహకారం అందించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు టిడిపి నాయకులు మున్సిపల్ శాఖ అధికారులు సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## నూకసానికి గోరంట్ల శుభాకాంక్షలు



**దర్శి అక్టోబర్ 2 (ఆంధ్ర పత్రిక)** ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నూకసాని బాలాజీని శ్రీ హర్షిణి కళాశాలల అధినేత, టిడిపి సీనియర్ నాయకులు గోరంట్ల రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి వనవ్ కళ్యాణ్, ఐటి మంత్రి లోకేష్ బాబు ల సారథ్యం లో ఆంధ్ర ప్రదేశ్ సంక్షేమం, అభివృద్ధి లో దూసుకుపోతుందన్నారు. ప్రకాశం జిల్లాల్లో పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన నూకసాని బాలాజీకు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి దక్కడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గౌరవం తెలుగుదేశం పార్టీ లో ఉంటుందన్నారు.

## 13వ వార్షిక దసరా ఉత్సవాలకు ముస్తాబైన దుర్గామాత ఆలయం



**వి.కోట అక్టోబర్ 02(ఆంధ్ర పత్రిక):**చిత్తూరు జిల్లా వి.కోట మండలం వి.కోట పట్టణంలోని దుర్గానగర్లో వెలసిన శ్రీదుర్గామాత అమ్మవారి 13వ వార్షిక దసరా ఉత్సవాలకు సర్వం సిద్దమని ఆలయ ధర్మకర్త డా.ఎస్ ఆర్ దామోదర్ రెడ్డి తెలిపారు.ప్రతి ఏటా రాష్ట్రంలోని ఎక్కడాలేని విధంగా వేలమంది మహిళామనులతో పట్టణ పురవీధుల్లో, ప్రాచీన దేవాలయమైన శ్రీవేణుగోపాలస్వామి దేవాలయ మాఢవీధుల గుండా అంగరంగ వైభవంగా సాగే పాల కలశాల శోభాయాత్ర ఈ సారి 3033 మందితో రికార్డు స్థాయిలో జరగనుందని ఆయన తెలిపారు. కోరిన భక్తుల కొంగుబంగారమై, అందరికీ అడిగిన వరాలిచ్చే దుర్గాంబ మహిమలు ఎల్లలు దాటుతున్నాయి.ఆలయ నిర్వాహకులు సైతం దేవీ శరన్నవరాత్రి సంబరాలకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నారు.జిల్లా అధికారులను, పెద్దలను, మూడు రాష్ట్రాల కూడలిలోనీ ప్రముఖులను, వికోట పట్టణంలో కాక పరిసర ప్రాంతాల ప్రజలను ఉత్సవాలకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ జగన్మోహన్ రెడ్డి, ట్రెజరర్ తుకారామ్ , కమిటీ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

## మహాత్ముల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన దర్శి భాజాపా నాయకులు



**దర్శి అక్టోబర్ 2 (ఆంధ్ర పత్రిక)** మహాత్మ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలను దరిశి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి మాడపాకుల శ్రీనివాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు వీధి లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతదేశానికి మహనీయులు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి, ఆర్టికల్ సెల్ జిల్లా కన్వీనర్ నాగభూషణాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏవి నారాయణరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, దర్శి రూరల్ మండలాధ్యక్షుడు కాకర్ల నాగసాయి, యువ నాయకులు అనిల్, కొండలు, అచ్యుత ప్రసన్నకుమార్ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి



ఐరాల అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) ఘనంగా గాంధీ జయంతి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణధికారి కార్యాలయం నందు బుధవారం గాంధీ జయంతి సందర్భంగా దేవస్థానం ఈ.వో గురు ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది అందరూ కలిసి మహాత్మ గాంధీ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి నివాళులు అర్పించి మహాత్మా గాంధీ ని స్మరించుకున్నారు, ఐరాల పోలీస్ స్టేషన్ లో గాంధీ జయంతి నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు స్టేషన్ సిబ్బంది , ఏఈవోలు రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, సూపర్డెంట్లు కోదండపాణి, శ్రీధర్ బాబు, బాలరంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద కేంద్రాన్ని పునర్ ప్రారంభించిన జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి



**ఐరాల, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక)** ఐరాల మండలము , బొమ్మ సముద్రం గ్రామ పంచాయతీ నందు గాంధీ జయంతి సందర్భంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను పునర్ ప్రారంభించిన జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి . బుధవారం మండలంలోని బొమ్మ సముద్రం గ్రామ పంచాయతీ నందు చెత్త నుండి సంపద కేంద్రం ను పరిశీలించి పునర్ ప్రారంభించిన చిత్తూరు జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి. ఈ కార్యక్రమం లో హరిత రాయబారులను సన్మానించారు , చెత్త బుట్టలు పంపిణీ చేశారు, కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లత , సర్పంచ్ రఘు , విస్తరణ అధికారి కుసుమ కుమారి , కాణిపాకం సబ్ ఇన్స్పెక్టర్ ,పంచాయతీ కార్యదర్శులు మౌనిక, సుబ్బా రెడ్డి , సచివాలయం సిబ్బంది, వార్డు సభ్యులు , ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చీపురుపట్టిన మోదీ

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. 'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, రాజీవ్‌రంజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతమవడానికి కోట్లమంది భారతీయులే కారణమని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రజలు ఎక్కువగా తమంతతాముగా పాల్గొన్నప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, కానీ వాటిని చూసి మనమెప్పుడూ పారిపోలేదు. ధైర్యంగా ముందుకు సాగుతున్నాం, వాటిని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. వెయ్యి మంది మహాత్మాగాంధీలు, లక్ష మంది నరేంద్రమోదీలు, అన్ని రాష్ట్రాల సీఎంలు, ప్రభుత్వాలు వచ్చినా.. స్వచ్ఛ్ ఇండియా సాకారం కాలేకపోయేది. కానీ కోట్ల మంది భారతీయుల వల్ల అది సాధ్యపడిందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం ముందుకు సాగుతుందని అన్నారు. స్వచ్ఛభారత్ ఉద్యమం వల్ల సమాజంలో సానుకూలమైన పోటీ వాతావరణం నెలకొందని అంటూ అది స్వచ్ఛ ర్యాంకులను చూస్తే తెలుస్తోంది. ఈ ఉద్యమం కోసం ప్రజలు ఎంత కృషి చేశారో అర్థమవుతోంది. దేశమంతా క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని స్వాగతించింది. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. నేడు ఇది సామాన్యుడి ప్రచార కార్యక్రమని మోదీ పేర్కొన్నారు.

# వడ్డీల పేరుతో వేధిస్తే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసే వారిని సహించబోమన్నారు. వసూళ్ల పేరుతో అమాయకులను బలిచేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. వడ్డీ వ్యాపారాలను సీరియస్‌గా తీసుకున్నామని మంత్రి అనిత తెలిపారు. వైకాపా నేత కాల్ మనీ దందాకు తాము బలయ్యామని ఇటీవల ఏలూరులో బాధితులు ఆరోపించారు. అప్పు ఇచ్చి దానికి ఇష్టమొచ్చినట్లు వడ్డీలు కట్టించుకునే వారని, సమయానికి కట్టకపోతే అసభ్యపదజాలంతో తిట్టేవారని వాపోయారు. భయపడి కట్టినా ఇంకా బకాయి ఉన్నారంటూ వేధించేవారని పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన సమయంలో తీసుకున్న ప్రామిసరీ నోట్లతో ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఏలూరు ఎస్పీతో మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# కొత్త పార్టీ ప్రకటించిన పీకే..

(మొదటిపేజీ తరువాయి)

బిహార్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతుందని అన్నారు."కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించాం. అయితే.. ఈ పార్టీకి నాయకత్వం మాత్రం నా చేతుల్లో లేదు. రెండేళ్లుగా దీని కోసం శ్రమించిన వారే ఈ నిర్ణయం తీసుకుంటారు" అని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు."గత 30 ఏళ్లుగా బిహార్ ప్రజలు ఆర్జేడీ లేదా జేడీయూ లేదా భాజపాకు మాత్రమే ఓటు వేస్తున్నారు. ప్రస్తుతం ఈ సంప్రదాయం అంతం కావాలి. మా పార్టీ రాజవంశానికి చెందినది కాదు" అని అన్నారు. జన్ సూరజ్ పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించినట్లు వెల్లడించారు. భాజపాతో కలిసి తమ పని చేస్తుందంటూ కొన్ని విపక్షాలు చేస్తోన్న ఆరోపణలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. బిహార్ విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పునకు పిలుపునిచ్చిన పీకే.. విద్యారంగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలను సాధించేందుకు రాబోయే పదేళ్లలో రూ.5లక్షల కోట్లు అవసరమవుతాయని చెప్పారు.

# ఇజ్రాయెల్-ఇరాన్ దాడి..

(మొదటిపేజీ తరువాయి)

కువైట్ ఎయిర్‌వేస్ వంటి ప్రముఖ విమానయాన సంస్థలు ఈమేరకు ప్రకటన విడుదల చేశాయి.మిడిల్ ఈస్ట్‌లోని కొన్ని ప్రాంతాల్లో గగనతల పరిమితుల కారణంగా బుధవారం విమానాలను దారి మళ్లిస్తున్నట్లు ఎతిహాద్ ఎయిర్‌వేస్ తెలిపింది. ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ అక్టోబర్ 2,3 తేదీల్లో ఇరాక్ (బాస్రా, బాగ్దాద్), ఇరాన్, జోర్డాన్‌లకు వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసింది. ఇరాక్, ఇరాన్‌లకు ప్రయాణించే విమానాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఖతార్ ఎయిర్‌వేస్ ప్రకటించింది. జోర్డాన్, ఇరాక్, ఇజ్రాయెల్, ఇరాన్‌లకు అక్టోబర్ 2, 3 తేదీలకు ప్రయాణాలు సాగించే ఎయిర్‌క్రాఫ్ట్‌లను నిలిపేస్తున్నట్లు ఫ్లైదుబాయ్ పేర్కొంది. కువైట్ ఎయిర్‌వేస్ విమాన సమయాల్లోనూ మార్పులు చేసినట్లు కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు.ఇజ్రాయెల్‌పై ఇరాన్ మంగళవారం సుమారు 400 బాలిస్టిక్ మిసైల్స్‌తో భీకరంగా దాడులు చేసింది. అయితే వెంటనే అప్రమత్తమైన ఇజ్రాయెల్ తమ ఐరన్ డోమ్ వ్యవస్థతో ఇరాన్ మిసైల్స్‌ను అడ్డుకున్నట్లు ప్రకటించింది.

# ముడా కేసులో ఈడి దూకుడు

### సామాజిక కార్యకర్త స్నేహమయికి నోటీసులు

### నేడు స్టేట్‌మెంట్ రికార్డుకు రావాలని పిలుపు

**బెంగళూరు,అక్టోబర్ 2 :** మైసూర్ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వేగం పెంచింది. ఈ కేసుకు సంబంధించి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పై ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణకు ఈడీ బుధవాంనాడు సమన్లు జారీ చేసింది. స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు అక్టోబర్ 3వ తేదీ ఉదయం 11 గంటలకు తమ కార్యాలయానికి రావాలని అందులో పేర్కొంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై సెప్టెంబర్ 30న పోలీస్ ఎఫ్ఐఆర్‌తో సమానమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ను ఈడీ నమోదు చేసింది. తన భార్యకు 14 స్థలాలను 'ముడా' కేటాయించడంలో అవకతవకలు జరిగాయన్న అరోపణలను సిద్ధరామయ్య ఎదుర్కొంటున్నారు. లోకాయుక్త పోలీసులు సెప్టెంబర్ 27న సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, బావమరిది మల్లికార్జున స్వామి, దేవరాజ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దేవరాజ్ నుంచే భూములను మల్లికార్జున స్వామి కొనుగోలు చేసి పార్వతికి గిఫ్ట్‌గా ఇచ్చారని ఆరోపణలున్నాయి. దీనికి ముందు, సిద్ధరామయ్యపై విచారణకు గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని ప్రత్యేక కోర్టు సమర్థించింది. కాగా, తనకు సోదరుడు గిఫ్ట్‌గా ఇచ్చిన భూముల విషయాన్ని రాజకీయం చేసి తన భర్తను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని సిద్ధరామయ్య భార్య ఆవేదనకు గురయ్యారు. 14 స్థలాలను తిరిగి ముడాకు ఇచ్చివేస్తున్నట్టు ప్రకటించారు. దీనిపై సిద్ధరామయ్య స్పందిస్తూ, రాజకీయాలతో సంబంధం లేని తన భార్య తీవ్ర మానసిక సంక్షోభానికి గురయ్యారని, భూములను తిరిగి ఇచ్చివేయాలని ఆమె నిర్ణయించడం తనకు ఆశ్చర్యం కలిగించినప్పటికీ ఆమె నిర్ణయాన్ని గౌరవిస్తున్నానని అన్నారు. ఈడీతో సహా ఎవరినైనా సరే తాను చట్టబద్ధంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

# హైడ్రాకు మరిన్ని అధికారాలు

**హైదరాబాద్, అక్టోబరు 2 (ఆంధ్రపత్రిక):** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ హైడ్రాకు హై పవర్స్ వచ్చాయి. హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇకపై హైడ్రాకు ప్రత్యేక చట్టం కల్పించారు. మున్సిపల్ చట్టంలో 374 – బీ సెక్షన్ చేరుస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. హైడ్రాకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిస్తూ ప్రత్యేక ఆర్డినెన్స్ రూపకల్పన చేసింది. ఈ ఆర్డినెన్స్‌ను కేబినెట్ ఆమోదం తెలపడంతో ఫైల్‌ను రాజ్ భవన్‌కు పంపింది. ఈ ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. గవర్నర్ వ్యక్తం చేసిన పలు సందేహాలకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ వివరణ ఇచ్చారు. ప్రభుత్వ వివరణలతో సంతృప్తి చెందిన గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్ ్ ÷ల్‌పై సంతకం చేశారు. దీన్ని రాజ్ భవన్ వర్గాలు అధికారికంగా వెల్లడించాయి. జీహెచ్‌ఎంసీ చట్టం 1955లో 374 బీ సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. ఓఆర్ఆర్ పరిధి వరకు ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాలు పరిరక్షిస్తూ సర్వాధికారాలు ఇచ్చేలా చట్టం రూపొందించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, వాల్టాయాలోని అధికారాలు హైడ్రాకు బదలాయించారు. కాగా మూసీ సుందరీకరణలో మరో అడుగుపడింది. డ్రోన్ సర్వే ద్వారా గుర్తించిన నదీ గర్భం (రివర్ బెడ్)లో ఉన్న ఇళ్ల కూల్చివేత మొదలైంది. స్వచ్ఛందంగా తరలివెళ్లినవారి నివాసాలను తొలగిస్తున్నారు. వీరికి డబుల్‌బెడ్ రూం ఇళ్ల తాళాలు అప్పగించాకనే.. మూసీలో ఖాళీ చేసిన ఇళ్లను పడగొడుతున్నారు. ప్రజలు నివసిస్తున్న వాటి జోలికి వెళ్లడం లేదు. మంగళవారం రెవెన్యూ అధికారులు, పోలీసుల పర్యవేక్షణలో హైదరాబాద్‌లోని నాంపల్లి, సైదాబాద్, హిమాయత్‌నగర్ మండలాల పరిధి శంకర్‌నగర్, వినాయక వీధిలో ఇళ్ల కూల్చివేత చేపట్టారు. ఈ ప్రాంతాల్లో 333 నిర్మాణాలుండగా 300 ఇళ్లకు రివర్ బెడ్ మార్కింగ్ పెట్టారు. 83 ఇళ్లను పడగొట్టినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఎక్కువగా రేకుల షెడ్లు ఉన్నాయి. ఇరుకు గల్లీల్లో ఉండడంతో పొ÷-లకెయిన్లు లేకుండా కూలీలను ఏర్పాటు చేసి నెమ్మదిగా పడగొడుతున్నారు. ఇంటి సామగ్రిని తీసుకెళ్లేందుకు నిర్వాసితులకు అవకాశం కల్పించారు. వస్తువుల తరలింపునకు ప్రత్యేక వాహనాలను అందుబాటులో ఉంచారు. నిర్వాసితులను మలక్‌పేట్‌లోని పిల్లి గుడిసెలు, ఉప్పల్‌లోని ప్రతాప సింగారంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయానికి తరలిస్తున్నారు. కాగా, శంకర్‌నగర్‌లో కొందరు నిరసన వ్యక్తం చేశారు. చిన్న డబుల్ బెడ్ రూంలలో పెద్ద కుటుంబాలు ఎలా ఉంటాయని వాపోయారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయగా పోలీసులు సముదాయించారు. మూసీతో తలెత్తే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చాలామంది ఖాళీ చేసేందుకు ముందుకొస్తున్నారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న కుటుంబాలు సంతోషంగా వెళ్తుండగా, 6 నుంచి 10 మంది ఉన్నవారు భావోద్వేగానికి గురవుతున్నారు.

# పోర్టు పనులు వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్లక్ష్యం చేశారని సీఎం ఆరో పించారు. నగరంలో ఎక్కడ చూసినా చెత్తా చెదారం పేరుకుపోయి కనిపిస్తోందని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేర్చారని, కానీ దాని ప్రక్షాళనకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని తొలగించాలంటే కనీసం రెండు, మూడేళ్లు పడుతుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన ఈ పనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే అన్ని వ్యవస్థలనూ గాడిలో పెడతామని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..'బందర్ పోర్టు పనులను ఆకస్మిక తనిఖీ చేశాం. 3669 పీపీ మోడల్‌లో 2025 అక్టోబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటివరకూ రూ.885కోట్ల పనులు మాత్రమే జరిగాయి. డెవలపర్‌ని పిలిచి డెడ్ లైన్ పెడతా. పోర్ట్ పనులు పూర్తి చేయకపోతే చర్యలు ఉంటాయి. ప్రాజెక్టుకు ఇంకా 36.30ఎకరాలు ఇవ్వాల్సి ఉంది. ఈ విషయాన్ని కలెక్టర్‌కు చెప్పాం. పోర్ట్ నైల్ ప్రాజెక్టుకు 3,696 ఎకరాలు అవసరం. ఇది పూర్తయితే మచిలీ పట్నం వేగంగా అభివృద్ధి చెందుతుంది. అమరావతికి దగ్గరగా ఉండే ఓడరేవు ఇది. రాజధానిగా పోర్టుగా దీన్ని అభివృద్ధి చేస్తాం. తద్వారా అన్ని ప్రాంతాలకూ మంచి జరుగుతుంది. ఇసుక కొరత ఉందని చెప్పారు. ఫాస్ట్ ట్రాక్‌లో ఇవ్వాలని చెప్పాం. పరిశ్రమలకు ఇక్కడ అవకాశం ఇస్తే ఎగుమతులు పెరుగుతాయి. అనేక అవకాశాలు పరిశీలించి ఇక్కడ పరిశ్రమలను ప్రోత్సహిస్తాం. మంచి పోర్టుగా అభివృద్ధి చేసి చూపుతాం. మచిలీపట్నం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. గతంలో నేనే ఈ ప్రాజెక్టు ప్రారంభించా. మళ్లీ వాళ్లు మొదలుపెట్టి పనులు ఆపేశారు. ఈసారి బందర్ పోర్టు పూర్తి చేసి చూపుతాం. ఎంతోమంది ఈ ఓడరేవు కోసం పెద్దపెద్ద ఉద్యమాలు చేశారు. ప్రస్తుతం నాలుగు బెర్త్‌లు ఉన్నాయి. పెంచాల్సిన అవసరం ఇప్పుడు లేదు. అవసరమైతే భూసమీకరణ మళ్లీ చేపడతాం. బందర్ ఓడరేవు, రైల్వే లైన్, జాతీయ



రహదారిలతో మచిలీపట్నం రూపు రేఖలు మారిపోతాయి. జనవరి నాటికి పి-4 అమల్లోకి తెస్తాం. ప్రభుత్వ ఆస్తులను గత ప్రభుత్వం దోచుకుంది. వాటిపై విచారణ చేసి స్వాధీనం చేసుకుంటాం. ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం తీసుకుని అభివృద్ధి చేస్తుంది' అని తెలిపారు. పరిశ్రమలకు కూడా ఇక్కడ అవకాశం ఇస్తే ఎగుమతులు పెరుగుతాయన్నారు. గతంలో ఈ ప్రాజె క్టును ప్రారంభించి.. మొదలు పెట్టిన పనులను గత పాలకులు నిలిపివేసినట్లు చెప్పారు. ఈసారి బందరు పోర్టు పనులు పూర్తి చేసి చూపుతామన్నారు. పోర్టులో నాలుగు బెర్తులు ఉన్నాయని.. వాటిని పెంచాల్సిన అవసరం ఇప్పుడు లేదన్నారు. అవస రమైతే భూసమీకరణ మళ్లీ చేపడతామన్నారు. బందరు పోర్ట్ , రైల్వేలైన్, జాతీయ రహదారులతో మచిలీపట్నం రూపు రేఖలు మారిపోతాయన్నారు. ప్రభుత్వ ఆస్తులను గత ప్రభుత్వం దోచుకుందని, వాటిపై విచారణ చేసి స్వాధీనం చేసుకుంటా మన్నారు. బందరు కళాశాలకు పూర్వవైభవం తీసుకొస్తామని సీఎం తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి తదితరులు సీఎం పర్యటనలో ఉన్నారు. ఇదిలావుంటే ప్రజలకు సీఎం చంద్రబాబు మూడు గుడ్ న్యూస్‌లు చెప్పారు. ఇవాళ్టి నుంచి చెత్త పన్ను వసూలు పూర్తిగా నిలిపివేయాలని ఆదేశిం చారు. అంతే కాకుండా డ్వాక్రా సంఘాలను ఇకపై చిన్నతరహా పరిశ్రమలుగా గుర్తిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు కృషి చేస్తున్న వారి కోసం ప్రత్యేకంగా గ్రూప్‌లు ఏర్పాటు చేయబోతున్నట్టు వెల్లడించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గాంధీజీ ఆశయాలు మేరకు వచ్చిదే స్వచ్ఛ భారత్ నినాదమన్నారు. అందుకే దీన్ని 2014 అక్టోబర్ 2న ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారని గుర్తు చేశారు. దీని అమలు కోసం ప్రత్యేకంగా ఉప సంఘం ఏర్పాటు చేశారని దానికి తాను అధ్యక్షత వహించాని తెలిపారు. అంతే కాకుండా చెత్త నుంచి సంపద సృష్టించే విషయంలో కూడా వినూత్న ఆలోచనలు చేస్తున్నట్టు వెల్లడించారు చంద్రబాబు. మన ఊరును, జిల్లాను, రాష్ట్రాన్ని క్లీన్‌గా ఉంచేందుకు కృషి చేస్తున్న వారిని అభినందించాలన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో రైతు సంఘాలు, డ్వాక్రా సంఘాలు చూశామని ఇకపై స్వచ్ఛ సేవకుల కోసం సంఘాలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. సంక్రాంతి నుంచి వీటికి శ్రీకారం చుట్టబోతున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఫ్లెక్సీల నిషేధం విషయాన్ని పునఃపరిశీలిస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీలను సంప్రదించి వారి అభిప్రాయాలు తీసుకొని ఫ్లెక్సీలు లేని రాష్ట్రంగా మార్చేందుకు కూడా చర్యలు తీసు కుంటామన్నారు. రాష్ట్రాన్ని పీ4 విధానంలో అభి.వృద్ధి చేసేందుకు ప్రణాళిక రచిస్తున్నామని తెలిపారు చంద్రబాబు. అందుకే పేదరికం లేని సమాజం కోసం ప్లాన్లు చేస్తున్నా మన్నారు. అందుకే డ్వాక్రా సంఘాలను ఇక ఎంఎస్ఎంఈ హోదా కల్పిస్తామ న్నారు. ఈ పక్రియను సంక్రాంతి నుంచి చేపడతామన్నారు.

# కార్మికుల తొలగింపు సరికాదు..

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాలన్నారు. లేకపోతే నిరాహారదీక్ష ప్రారంభిస్తానని హెచ్చరించారు. కూర్మనపాలెం స్టీల్ ప్లాంట్ దీక్ష శిబిరంలో కార్మి కుల ఆందో ళనకు సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరం వద్ద రోడ్డుపై బైఠాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసన తెలిపారు. కనీసం నోటీసు ఇవ్వకుండా కాంట్రాక్టు కార్మికులను తొలగి స్తుండటం దారుణమని.. నిర్వాసితులకు ఉద్యోగాలిస్తామని ఇవ్వకుండా రోడ్డున పడేశారని మండిపడ్డారు. కనీసం కాంట్రాక్ట్ పను లు చేసుకోనే వీలులేకుండా చేశారని.. ఆవేదన వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టింది కాంగ్రెస్ పార్టీనేనని.. కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో లేకపోవడంతో ప్రైవేటీకరణకు సిద్ధమయ్యారని ఆరోపించారు. కేంద్రానికి భూముల మీద కన్ను ఉంది.. ప్రైవేటీకరణ చేస్తే లాక్కోవచ్చుని కుట్ర చేస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు ఇప్పటి వరకు ఎటువంటి భరోసా ఇవ్వడం లేదని.. కనీసం రా మెటీరియల్ కొనుక్కోనే పరిస్థితి కూడా ఉక్కు పరిశ్రమకు లేదన్నారు. పాలకుల నిర్వాకం వల్లే ప్లాంట్ ను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. నష్టాల సాకును చూపి ప్రైవేటీకరణ చేయాలని చూస్తు న్నారని.. చంద్రబాబు, జగన్ ఎటువంటి భరోసాను ప్లాంట్ కార్మికులకు చేయడం లేదని ఆరోపించారు. చిత్తశుద్ధితో ఆదుకునే ప్రయత్నం ఎవరూ చేయడం లేదని.. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ ఒక మిలియన్ టన్నుల ను కూడా ఉత్పత్తి చేయలేని దుస్థితిలో ఉందన్నారు. జగన్ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉందా అని అడిగారట అని ఆయనకు ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. ఇక చంద్రబాబు మాటలు తప్ప చేతలు ఉండవ న్నారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు శిబిరానికి రావాలని.. 14 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు భరోసాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులను పర్మినెంట్ చేస్తున్నామని, స్టీల్ ప్లాంట్ స్పష్టమైన వైఖరిని చంద్రబాబు ప్రకటిం చాల న్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్పందించకపోతే నిరాహార దీక్షలు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని అవసరమైతే ఢిల్లీలో అయినా చేస్తామన్నారు. స్టీల్ ప్లాంట్ నుచి ఇటీవల నాలుగు వేల మంది కాంట్రాక్ట్ కార్మికు లను తొలగించారు. స్టీల్ ప్లాంట్‌కు ముడిసరుకు సమస్య ఉండటంతో ఉత్పత్తి సరిగ్గా జరగడం లేదు. ఈ కారణంగాభారీగా నష్టాలు వస్తున్నాయి. జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లోకి వెళ్లిపోయారు. దీంతో కాంట్రాక్ట్ కార్మికులను తొలగించారు. దీనిపై కార్మికులు ఆందో ళన చేస్తున్నారు. వీరికి మద్దతుగా కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు షర్మిల ధర్నాకు మద్దతుగా నిలిచారు.

# ఝార్ఖండ్‌లో దుండగుల దుశ్చర్య

- రైల్వే ట్రాక్‌లో కొంత భాగం పేల్చివేత
- రాజస్థాన్‌లోని పలు రైల్వేస్టేషన్‌లకు

బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 2 :** రైలు ప్రమాదాలే లక్ష్యంగా ట్రాకులపై రాళ్లు, పేలుడు పదార్థాలు పెట్టిన ఘటనలు ఇటీవల కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఝార్ఖండ్‌లో కొందరు దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. బొగ్గు రవాణాకు వినియోగించే రైల్వే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చివేశారు. దీని వెనక క్రిమినల్ ముఠాల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఇది భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో భాగం కాదని అధికారులు వెల్లడించారు. ఝార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్ జిల్లాలో బొగ్గు రవాణాకు వినియోగించే రైల్వే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చేసినట్లు పోలీసుల వెల్లడించారు. ఈ ఘటనలో 470 సెం.మీ.ల మేర ట్రాకు పేలిపోయినట్లు తెలిపారు. గోడ్డాలోని లాల్ మాటియా నుంచి పశ్చిమ బెంగాల్ ఫరక్కాలోని తన పవర్ స్టేషన్‌కు బొగ్గును రవాణా చేసేందుకు ఈ ట్రాక్‌ను నిర్వహిస్తున్నట్లు ఎన్టీపీసీ వెల్లడించింది. దేశంలో తరచూ బాంబు బెదిరింపులు అధికారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తాజాగా రాజస్థాన్‌లోని పలు రైల్వేస్టేషన్‌లకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు తనిఖీలు ప్రారంభించారు. రాజస్థాన్‌లోని హనుమాన్ ఘర్ జంక్షన్‌లోని స్టేషన్ సూపరింటెండెంట్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఓ లెటర్ ఇచ్చాడు. ఆ లేఖ జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ పేరుతో ఉంది. అందులో శ్రీరంగానగర్, బికనీర్, జోధ్‌పూర్, కోట, బుంది, ఉదయపూర్, జైపూర్‌తో సహా పలు స్టేషన్‌లలో బాంబు దాడులు జరగనున్నాయని పేర్కొన్నారు. వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. బీఎస్ఎఫ్, జీఆర్పీ, ఆర్పీఎఫ్ బలగాలు రైల్వేస్టేషన్‌లలో తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు. అలాగే జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌లో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# బిజెపికి ఉద్వాసన పలకండి

### హర్యానా ఎన్నికల ర్యాలీలో ప్రియాంక గాంధీ

**చండీగఢ్,అక్టోబరు 2 :** ఈ నెల 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఉద్వాసన పలకవలసిందిగా ప్రజలకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం విజ్ఞప్తి చేశారు. ఇది దుష్టులు, అన్యాయం, అబద్ధాలపై పోరాటం అని ప్రియాంక పేర్కొన్నారు. హర్యానా జులానా నియోజకవర్గంలో తమ పార్టీ అభ్యర్థి, ఒలింపిక్ మల్లయోధురాలు వినేశ్ ఫోగట్ తరఫున ఒక బహిరంగ సభలో ప్రియాంక గాంధీ ప్రసంగించారు. ఉపాధి కల్పన, అగ్నివీర్ మిలిటరీ నియామక పథకం, రైతుల సంక్షేమం తదితర సమస్యలపై రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వంపై ప్రియాంక విరుచుకుపడుతూ, అధికార పార్టీ ప్రతి దశలోను ప్రజలకు 'నయవంచన' చేసిందని ఆరోపించారు. 'కురుక్షేత్ర యుద్ధం, బ్రిటిష్‌వారిపై పోరాటం మాదిరిగా అవకాశం మళ్లీ వచ్చింది. తేడా ఏమీ లేదు' అని ఆమె అన్నారు. 'ఇప్పుడు ఇది అన్యాయం, అసత్యం, దుష్టులపై మీ పోరాటం. మీరు ధీమాగా నిలబడవలసి ఉంటుంది. మీరు ఆత్మావలోకనం చేసుకోవలసి ఉంటుంది, ఏమి జరుగుతోందో చూడవలసి ఉంటుంది' అని ప్రియాంక సూచించారు. మోడీ ప్రభుత్వం కొద్ది మంది పారిశ్రామికవేత్తల ప్రయోజనార్థమే పని చేస్తున్నదని ప్రియాంక ఆరోపిస్తూ, బిజెపి నేతృత్వంలోని కేంద్రం 'సర్వాన్ని అంబానీకి, అదానీకి' ఇచ్చినందున ఉద్యోగావకాశాలు కల్పించలేకపోతోందని విమర్శించారు, 'అన్ని రేవులు, భూమి, పరిశ్రమలు, విమానాశ్రయాలను బడా పారిశ్రామికవేత్తల పరం చేశారు' అని ఆమె అన్నారు. ఇప్పుడు చిన్న వాణిజ్య సంస్థలు, వ్యవసాయ రంగం నుంచి ఉద్యోవకాశాలు సృష్టించలేరని ఆమె పేర్కొన్నారు. 'అది(బిజెపి ప్రభుత్వం) ఉపాధి కల్పన పని చేయజాలదు, ఎందుకంటే దాని విధానాలు దానికి వ్యతిరేకంగా ఉన్నాయి' అని ప్రియాంక ఆరోపించారు.అగ్నిపథ్ పథకం గురించి ప్రియాంక ప్రస్తావిస్తూ, అగ్నివీర్‌లకు ఎటువంటి పింఛనూ



లభించదని, వారు నాలుగు సంవత్సరాల సర్వీస్ అనంతరం ఉద్యోగం కోసం మళ్లీ వెతుకులాడవలసి ఉంటుందని అన్నారు. 'మీకు మోడీజీ ఇచ్చింది ఇదే' అని ఆమె అన్నారు. 'కుటుంబ పరిచయ పత్రం' పథకంపై బిజెపి ప్రభుత్వాన్ని ప్రియాంక విమర్శిస్తూ, అది ప్రజలను ఎన్నో ఇబ్బందుల పాల్జేసిందని చెప్పారు. 'మిమ్మల్ని పది సంవత్సరాలు తప్పుదోవ పట్టించారు. పది సంవత్సరాలుగా రైతులు, జవాన్లు, మల్లయోధులు, మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని మీరు చూస్తున్నారు' అని ఆమె అన్నారు. ప్రస్తుతం రద్దు అయిన మూడు వ్యవసాయ చట్టాల గురించి ప్రియాంక ప్రస్తావిస్తూ, రైతాంగానికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. 'ఢిల్లీ సరిహద్దుల్లో బైఠాయించిన నిరసనకారులైన రైతులను కలుసుకునేందుకు మోడీ ఐదు నిమిషాల పాటు అయినా బయటకు రాలేకపోయారు' అని ప్రియాంక విమర్శించారు.

# శ్రీవారిని దర్శించుకున్న పవన్

(మొదటిపేజీ తరువాయి)

కాలిబాటన తిరుమలకు వచ్చిన ఉపముఖ్యమంత్రి బుధవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. తన ఇద్దరు కుమార్తెలతో కలిసి మహాద్వారం గుండా ఆలయంలోకి పవన్ ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆయనకు టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం తన ఇద్దరు కుమార్తెలతో కలిసి పవన్ శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం సమయంలో వారాహి డిక్లరేషన్ బుక్‌ను స్వామి వారి పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు పొందారు. ఆ పుస్తకాన్ని చేత పట్టుకొని ఆలయం వెలుపల మీడియాకు ప్రత్యేకంగా చూపించారు. సనాతన ధర్మానికి సంబం ధించిన అంశాలతో బుక్‌ను రూపొందించినట్లు సమాచారం. గురువారం వారాహి సభలో పుస్తకంలోని అంశాలను ప్రజలకు డిప్యూటీ సీఎం తెలియజేయనున్నారు. దర్శనం తర్వాత అన్నదానం కేంద్రం వద్దకు చేరుకున్నారు. అన్నప్రసాదంలో అన్నప్రసాదాన్ని పవన్ స్వీకరించారు. అన్నదానంలో తనిఖీలు ముగించి అక్కడి నుంచి గాయత్రి నిలయానికి పవన్ కళ్యాణ్ బయలుదేరి వెళ్లారు. కాగా.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెద్ద కూతురు ఆధ్య, కుమారుడు అఖిరా నందన్ తరచూ మీడియా ముందుకు రావడంతో వారిద్దరూ అందరికీ సుపరిచితమే. అయితే పవన్ తన చిన్న కుమార్తె పలీనా అంజని కొణిదెలను మాత్రం తొలిసారి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పలీనా అంజని తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చారు. పలీనాతో డిక్లరేషన్ పత్రాలపై పవన్ సంతకాలు చేయించారు. టీటీడీ ఉద్యోగులు తీసుకువచ్చిన డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అయితే పలీనా అంజని మైనర్ అయినందున తండ్రిగా పవన్ కళ్యాణ్ కూడా ఆ పత్రాలపై సంతకాలు చేశారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో మీడియాపై టీటీడీ ఆంక్షలు విధించింది. ఆలయం వద్ద గొల్లమండపంకే మీడియాను పరిమితం చేసింది. పవన్ కళ్యాణ్ ఆలయం వెలుపలకి వచ్చిన సమయంలోనూ మీడియాను బయటకు రాకుండా టీటీడీ



అధికారులు అడ్డుకున్నారు. అటు అన్నదాన సముదాయంలోకి మీడియాకు నో ఏంట్రీ విధించారు. ఈ క్రమంలో టీటీడీ, భద్రతా సిబ్బంది తీరుకు నిరసనగా మీడియా ప్రతినిధులు ఆందోళనకు దిగారు.కాగా.. ప్రాయశ్చిత్త దీక్షను విరమించేందుకు నిన్న మధ్యాహ్నమే పవన్ తిరుమలకు చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరిన పవన్ మధ్యాహ్నం 3.30 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. నడకమార్గం ద్వారా తిరుమలకు వెళ్లాలనుకున్న ఆయన.. ఎయిర్‌పోర్టు నుంచి అలిపిరి పాదాల మండపం వద్దకు చేరుకున్నారు. భద్రతా సమస్య ఉన్న నేపథ్యంలో రోడ్డు మార్గం ద్వారా తిరుమలకు వెళ్లాలని పోలీసులు సూచించారు. దీంతో అలిపిరి నుంచి తిరుపతిలోని శ్రీపద్మావతి అతిథిగృహానికి చేరుకున్నారు. మెట్ల మార్గంలో వెళ్లి దీక్ష విరమించనున్నట్టు ఇదివరకే ప్రకటించడంతో... సాయంత్రం 4.50 ప్రాంతంలో అలిపిరి చేరుకున్నారు. అలిపిరి పాదాల మండపం వద్ద సాష్టాంగ నమస్కారం చేసి పటిష్ఠ భద్రత మధ్య పవన్ కళ్యాణ్ నడక మొదలుపెట్టారు. రెండు మోకాళ్లకు బెల్ట్‌లు (నీ క్యాప్) ధరించారు. అయినప్పటికీ మెట్లు ఎక్కేక్రమంలో పవన్‌లో అలసట కనిపించింది. మధ్యమధ్యలో ఎక్కువ విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. మోకాళ్ల పర్వతం వరకు వేగంగా నడిచారు. అక్కడ కాళ్ల నొప్పి తీవ్రం కావడంతో ఫిజియోథెరపీ తీసుకోవాల్సి వచ్చింది. ఒకదశలో మోకాళ్ల పర్వతం నుంచి వాహనంలో తిరుమలకు వెళతారన్న ప్రచారం జరిగింది. దీనికి అనుగుణంగా సిబ్బందీ అప్రమత్తం అయ్యారు. అయితే, ఏడో మైలు నుంచి నెమ్మదిగా నడుచుకుంటూ రాత్రి 9.20 గంటల ప్రాంతంలో తిరుమలకు చేరుకున్నారు. వాహనాలు సిద్ధంగా ఉంచినప్పటికీ ఆర్టీసీ బస్టాండు వరకు నడిచారు. అప్పటికే అభిమానులు పెద్దఎత్తున చేరుకోవడంతో ఆర్టీసీ బస్టాండు నుంచి వాహనంలో గాయత్రి సదన్‌కు చేరుకున్నారు. రాత్రికి అక్కడే బస చేశారు. ఇదిలా ఉండగా.. తిరుమల లడ్డూ అపవిత్రంపై జనసేన నేతలు ప్రాయశ్చిత్త దీక్షలు చేపట్టారు. ఈ క్రమంలో తిరుమలకు వచ్చిన పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కుమార్తెలు ఆద్య, పొలెనా అంజన, దర్శకుడు త్రివిక్రమ్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ప్రాయశ్చిత్త దీక్షను విరమించారు. గొల్ల మండపంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. తితిదే అధికారులు పవన్‌కు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత ఆయన తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రానికి వెళ్లి పరిశీలించారు. తిరుమల లడ్డూ కల్తీ నేపథ్యంలో పవన్ ఇటీవల ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు దీన్ని కొనసాగించారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి మంగళవారం సాయంత్రం తిరుపతి చేరుకున్న ఆయన.. అలిపిరి మెట్లమార్గం నుంచి కాలినడకన తిరుమలకు వచ్చారు. శ్రీవారి దర్శనానంతరం పవన్ కళ్యాణ్ వారాహి డిక్లరేషన్ బుక్‌తో వెలుపలకు వచ్చారు. చేతిలో ఎర్ర పుస్తకం ఉండటంతో భక్తులు ఆసక్తిగా గమనించారు. కాలినడక సమయంలోనే ఆయన తన వెంట డిక్లరేషన్ పుస్తకం తీసుకువచ్చారు. దర్శనానికి వెళ్లిన సమయంలో వెంట తీసుకెళ్లారు.

## గుంటసీమలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి

### సిపిఎం నాయకులు డిమాండ్



**దుంబ్రిగుడ,ఆగస్టు 2 (ఆంధ్రపత్రిక):** రంగిలిసింగి పంచాయితీ లింబగూడ గ్రామంలో సిపిఎం నాయకులు పర్యటించి పార్టీ మహాసభ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం కామ్రేడ్ సీతారం ఏచూరి చిత్రపటాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్. బి. పోతురాజు, టి. సూర్యనారాయణ సంయుక్తంగా మాట్లాడుతూ మారుమూల గ్రామాలైన తూటంగి, గుంటసీమ, లైగండ,రంగీలి సింగి, గుంటగన్నెల, పంచాయితీలకు చెందిన గ్రామాలు 55 ఉన్నాయన్నారు. ఈ గ్రామాలకు సంబంధించి జనాభా సుమారు 15000 మంది జీవనం సాగిస్తు కాలం వెళ్ళబోస్తున్నారు. వీరికి అనారోగ్యం ఏర్పడినప్పుడు 15 కిలోమీటర్ల నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న దుంబ్రిగుడ ఆసుపత్రి, లేదా అరకులోయ ఆస్పత్రికి వెళ్లి వైద్య సేవలు పొందవలసిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి గుంటసీమలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి. డుంబు, పి మోహన్ దాస్, పి జై రామ్, పి లోకిరామ్, ఆనందరావు, సీతారాం, రాము తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 117ని రద్దు చేయాలి




**అనంతగిరి, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** జీవో నెంబర్ 117 రద్దు చేయాలని ,పాఠశాలలో మాతృభాష మాధ్యమాని ప్రవేశపెట్టాలని, జీపిఎస్ ను రద్దు చేయలని, ఓపిఎస్ ను పునరుద్ధరించాలని డెమోక్రటి క్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహం ఎదురుగా నిరసన ప్రదర్శన బుధవారం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ప్రభుత్వ విద్యారంగానికి ప్రతిబంధకంగా మారిన జీవో నెంబర్ 117ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు కాని సదరు జీవో ప్రకారమే వర్క్ అడ్జస్ట్మెంట్ చేసినారు.

దీనివల్ల వేలాది మంది ఉపాధ్యాయులు మిగులుగా తేలినా పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వెంటనే సదరు జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ పాఠశాలలో మాతృభాష మాధ్యమాన్ని కొనసాగించి ఆ మేరకు సెక్షన్లను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న వార్షిక పరీక్షలన్నీ తెలుగులో రాయడానికి కూడా అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతంలకు వర్తించిన జీవో నెంబర్ -3 రద్దు చేయడం వల్ల వేలాది మంది నిరుద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర అన్యాయం జరుగు తుందన్నారు .

## బంగారం దొంగలు దొరికారు




**కొత్తపేట ,అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో ఈ ఏడాది మే నెలలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈచోరికి పాల్పడిన ఇద్దరు నిందితులను బుధవారం అరెస్టు చేసి సుమారు రూ.13 లక్షల విలువైన 212 గ్రాముల బంగారు, 2 కేజీల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.కొత్తపేట పోలీసు స్టేషన్ లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రావులపాలెం రూరల్ సిఐ సి.హెచ్. విద్యాసాగర్ వివరాలు వెల్లడించారు.ఈ ఏడాది మే 5వ తేదీన కొత్తపేట గ్రామంలోని బ్యాంకు కాలనీకి చెందిన రామోజు అనురాధ తన ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి రాజమండ్రి వెళ్ళారు. 9వ తేదీన తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోని బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పాటు విలువైన వాచీ తదితర వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసారు. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఎం. అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో కొత్తపేట డిఎస్పీ వై. గోవిందరావు పర్యవేక్షణలో దర్యాప్తును వేగవంతం చేసిన సిఐ విద్యాసాగర్, ఎస్సై సురేంద్ర ఈ చోరికి పాల్పడిన కొత్తపేట మండలం వాడపాలెంకు చెందిన బండారు మణికంఠ, చింతపల్లి వెంకటరాజులను బుధవారం అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి ఆభరణాలు, వాచీ విలువ సుమారు 13 లక్షలు ఉంటుందని, నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని సిఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో చురుగ్గా పనిచేసిన సిబ్బందిని అభినందించారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### జిల్లా నీటి యాజమాన్య సంస్థ గ్రామసభ




**బేస్తవారిపేట, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** బాపూజీ మహాత్మా గాంధీ మరియు మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బేస్తవారిపేట మండల పరిషత్ మరియు గ్రామపంచాయతీల నందు మహాత్మా గాంధీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

తదుపరి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మరియు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల గురించి గ్రామసభ నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమంలో ఏపీ డి ఓ భాస్కర రావు ఈ ఓ పి ఆర్ డి రామాంజనేయులు , ఏపీఓ గురు కుమార్ పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, పంచాయితీ సిబ్బంది,వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## అహింసా మార్గాన్ని అవలంబించిన మహాత్ముడు గాంధీ

### -రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి






**రాయచోటి, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** మహాత్మా గాంధీ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహాత్ముడని, ఆయన అడుగుజాడలు, అహింసా మార్గాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక మండిపల్లి భవన్లో గాంధీ చిత్రపటానికి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పలువురు టీడిపి నాయకులు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భం గామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ అనుసరించిన అహింస, సత్యం సత్యాగ్రహ మార్గాలతో శాంతి అహింసలను చాటిన మహనీయుడు అన్నారు. మహాత్మా గాంధీ చూపించిన బాటలోనే ప్రజలందరూ నడవాలని, అహింసను మరియు సత్యమార్గాన్ని జీవితంలో అవలంబించాలని సూచించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామ స్వరాజ్యమే దేశ అభివృద్ధికి మూల కారణమని మహాత్ముడు చాటాడన్నారు. జాతిపిత ఆదర్శాలను ఆదర్శంగా తీసుకున్న ప్రధానమంత్రి మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను అమలు చేస్తూ.. దేశాన్ని, రాష్ట్రాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారని, పౌరులందరూ కూడా స్వచ్ఛత కార్యక్రమాలలో భాగస్వాములై స్వచ్ఛ పట్టణాలు గ్రామాలుగా తీర్చేదిద్దుకోవాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి, నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ అడుగు జాడల్లో మనం పయనించాలి

### -రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** మహాత్మా గాంధీ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహోన్నతుడని, ఆయన అడుగుజాడలు అహింసా మార్గాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి, వివిధ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన బాటలోనే ప్రజలందరూ నడవాలని, అహింసను, సత్యమార్గాన్ని అవలంబించాలని సూచించారు.

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామ స్వరాజ్యమే దేశ అభివృద్ధికి మూల కారణమని మహాత్ముడు చాటారన్నారు. జాతిపిత ఆదర్శాలను ఆదర్శంగా తీసుకున్న ప్రధానమంత్రి మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను అమలు చేస్తూ దేశాన్ని, రాష్ట్రాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారన్నారు. పౌరులందరూ స్వచ్ఛత కార్యక్రమాలలో భాగస్వాములై స్వచ్ఛ పట్టణాలు, గ్రామాలుగా తీర్చేదిద్దుకోవాలని మంత్రి రాం ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## కొల్లాపూటు సచివాలయంలో గ్రామసభ



**దుంబ్రిగుడ , అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** కొల్లాపూటు గ్రామ పంచాయితీ సచివాలయం కేంద్రంలో బుధవారం స్థానిక సర్పంచ్ పి.రామ్మూర్తి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి ఎస్. రాజ్ కుమార్ పర్యవేక్షించారు. ముందుగా గాంధీజీ చిత్రపటాన్ని పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్నా గ్రామ స్వరాజ్యం సుపరిపాలన ద్వారా గ్రామ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నా పరిధిలో ఉన్న పంచాయితీ గ్రామాలను వార్డు సభ్యుల తో కలిసి సందర్శించి వ్యక్తిగత సమస్యలు, ఉమ్మడి సమస్యలు గుర్తించి సంబంధిత అధికారులకు విన్నవించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం విఆర్పి రాంబాబు మాట్లాడుతూ 2025- 026 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టేందుకు గ్రామాల వారిగా నూతన పనులు గుర్తించడం జరుగుతుందన్నారు.18 సంవత్సరాలు నిండిన యువతి యువత వారి యొక్క తల్లిదండ్రుల ఉపాధి కార్డులో పేరు నమోదు చేయించుకోవడం జరుగుతుందన్నారు. జత చేయవలసిన పత్రాలు ఆధార్ జిరాక్స్, బ్యాంక్ ఎకౌంటు బుక్ జిరాక్స్, ఉపాధి కార్డు జిరాక్స్ జత చేయాలన్నారు.

ఈ అవకాశాన్ని యువత యువతి సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వి. భీమన్న, వార్డు సభ్యులు బి .సుందర్, ఎస్. రాజు, జి. జగబంధు, నాయకులు ఎం. రామ్మూర్తి, ఎం. గణేశ్వరరావు, గ్రామ పెద్ద చిరంజీవి, నేచర్ సంస్థ సిబ్బంది కే. కావ్య, సింహాచలం, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహిళా , బాలికల భద్రతపై ప్రత్యేక చొరవ

### సుమారు 1000 మందితో మహిళా హారం నిర్వహణ: ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి




మహిళా రక్షక్" లోగో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ -మహిళలు మరియు బాలికల రక్షణ కొరకు ప్రత్యేక నెంబర్ ...9493206006- మరియు డయల్ 112 ద్వారా 24X7 జిల్లా పోలీసు వారు అందుబాటులో ఉంటారు: ఎస్పీ డి. నరసింహ కిషోర్





**రాజమహేంద్రవరం, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** జిల్లాలో మహిళలు మరియు బాలికల భద్రతపై, "మహిళా రక్షక్" అనే నూతన కార్యక్రమానికి బుధవారం సాయంత్రం స్థానిక పుష్కర్ ఘాట్ వద్ద శ్రీకారం చుట్టారు. అనంతరం పుష్కర్ ఘాట్ నుండి దేవి చౌక్ వరకు సుమారు 1000 మందితో మహిళా హారం నిర్వహించి మహిళా మరియు బాలికల భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిధి, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూ మహిళా రక్షక్ కార్యక్రమాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు.

ఇందుకోసం చొరవ తీసుకున్న తూర్పుగోదావరి పోలీస్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాల్లో తనను భాగ్యస్వామ్ చేసినందుకు ఎస్పీకి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళల సమస్యలపై స్పందించే హృదయం, ఆసక్తి ఉన్న వారిని గుర్తించి. వారిని ఒక బృందంగా ఏర్పాటు కోసం , ఎటువంటి అదనపు ఆర్థిక భారం లేకుండా మహిళా రక్షకు ఏర్పాటు ఒక మంచి ఆలోచన అన్నారు. మహాత్మా గాంధీ జన్మది నాన్ని పురస్కరించుకుని ఈ ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం ద్వారా మహిళల రక్షణకు మరింత భద్రత సాధ్యమవుతోంది అన్నారు. నేడూ మహిళల భద్రత ఒక సమస్యగా మారిందని, వాటిని పరిష్కారం చేసే దిశగా ఇటువంటి వినూత్న ఆలోచన స్వాగతీయం అన్నారు. ఫిర్యాదు ను ముందుగా గుర్తించి, నివారించే క్రమంలో మహిళా రక్షక్ ద్వారా ఒక దిశా నిర్దేశనంగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదని కలెక్టరు పేర్కొన్నారు. బాలికల ఈవ్ టీజింగ్ , చదువుకున్న అమ్మాయిలు ఇబ్బందులూ గురి చెయ్యడం, ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఇబ్బందులు పడే సందర్భాలను, ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా మహిళల రక్షణకు మరింత సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఇటువంటి వినూత్న ఆలోచన అక్టోబరు 2 వ తేదీ శ్రీకారం చుట్టడం ద్వారా ఈరోజు కు సార్థకం ఏర్పడిందని కలెక్టరు ప్రశాంతి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ మాట్లాడుతూ మహిళల భద్రత అనేది సమాజంలోని అనేక అంశాలను ప్రభావితం చేసే క్లిష్టమైన అంశం అన్నారు. జిల్లాలో మహిళలు మరియు బాలికల భద్రతకు సంబంధించి అన్ని విధాల తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఇందు కోసం జిల్లాలో ఏలూరు రెంజి డి ఐ జి మహిళా రక్షక్ అని నూతన కార్యక్రమం ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. మహిళలు మరియు బాలికల రక్షణ కొరకు ప్రత్యేక నెంబర్ "9493206006" మరియు డయల్ 112 ద్వారా 24X7 జిల్లా పోలీసు వారు అందుబాటులో ఉండేలా స్వయంగా తానే పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.మహిళలు మరియు బాలికలపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబమని, అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కే విజయ కుమారి, ఎడిషనల్ ఎస్పి, ఏవి సుబ్బ రాజు, డీఎస్పీలు, ఎస్. భవ్య కిషోర్, కే రమేష్ బాబు, ఎస్ జి పిఓ, జి.దేవకుమార్, ఎస్ బి, సి ఐ. అనుసూరి శ్రీని వాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు



**మొగల్తూరు, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** గత నెలలో పేరుపాలెం బీచ్ లో జరిగిన స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ కార్యక్రమం నకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమం నిర్వహించిన ఇంక్వాయిస్ సంస్థ శాస్త్రవేత్త బుర్ర శివయ్యకి మత్స్యకార సంక్షేమ సంక్షేమ సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాస అర్జున కుమార్ కి బుధవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం జరిగిన స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో ప్రశంసా పత్రము అందజేసి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, కేంద్ర సహాయ మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, ఉండి ఎమ్మెల్యే రఘురాం కృష్ణంరాజు, భీమవరం శాసనసభ్యులు పులపర్తి అంజి బాబు, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, తదితరులు శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. శాస్త్రవేత్త బుర్ర శివయ్య హైదరాబాదులో ఉన్న కా రణంగా ఆయన సతీమణి గారికి ఈ ప్రశంసా పత్రమును అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమమునకు నేదునూరి శ్రీనివాస్ తిరుమని కాంతారావు,పొన్నమండ సత్యనారాయణ, సంఘాని శ్రీనివాస్, బర్రె సీతారామరాజు తిరుమనీ భీమరాజు తదితరులు పాల్గొని సన్మాన గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

## రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా సీ.ఎం.రమేష్



**మునగపాక,అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన అనకాపల్లి ఎంపీ సీ.ఎం.రమేష్ ని అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు అభినందించారు.

## ఘనంగా ఎల్ఐసి ఏజెంట్లు ఫెడరేషన్ (లియాఫీ)60వ ఆవిర్భావ దినోత్సవం





**రావులపాలెం,అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** భారతీయ జీవిత బీమా సంస్థ ఏజెంట్లు ఫెడరేషన్(లియాఫీ) 60వ ఆవిర్భా వ దినోత్సవం వేడుకలను రావులపాలెం ఎల్ఐసి బ్రాంచి కార్యాలయంలో అధ్యక్షుడు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నాయుడు వెంకట్రావు,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వ్యక్తిగా సాధించలేనిది సంఘటితంగా ఎన్నో విజయాలను సాధించవచ్చునని అందులో భాగంగా ఎల్ఐసి ఏజెంట్లు అభివృద్ధికి ఫెడరేషన్ (లియాఫీ) ఏర్పడిన నాటి నుండి ఎన్నో విజయాలు సాధించిందని భవిష్యత్తులో కూడా ఏజెంట్లు అభివృద్ధికి, హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తుందని అన్నారు అనంతరం 60వ ఆవిర్భావ దినోత్సవ కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా సీనియర్ ఏజెంట్లు గంధం నర్సిమూర్తి, కోటిపల్లి సూర్య భాస్కర్ రావు లను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రాజమండ్రి డివిజనల్ ఈసీ మెంబర్ మట్టపర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పెరవలి వెంకటేశ్వరరావు,జి ఆర్ ఎల్ నారాయణ,చిర్ల వెంకటరెడ్డి,కె వరప్రసాద్,కె.నాగరాజు,డి.ఆర్.కె.రాజు, కె.వీ.వీ. సతీష్ వాసన వెంకన్న, జి.సుబ్రమణ్యం, సూరంపూడి శ్రీనివాస్,అప్పారి శ్రీనివాసరావు,మున్నీష్ భాషా, కంచర్ల రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 4 వ తేది నిడదవోలు, ఎస్వీఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా..

### యువత సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ హరిశ్చంద్ర ప్రసాద్

**రాజమహేంద్రవరం,అక్టోబర్ 2(ఆంధ్రపత్రిక):** ఈ నెల 4 వ తేదీన ఉదయం 9 గంటలకు నిడదవోలు, ఎస్వీఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో యువతకు జాబ్ మేళా జరుగనున్నట్లు డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ హరిశ్చంద్ర ప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్,ఎస్ వి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. జ్యోతి బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

ఈ జాబ్ మేళాలో 3 కంపెనీలు పాల్గొం టున్నట్లు వారు తెలిపారు. ఎస్.ఎస్.సి / డిప్లొమా/డి. ఫార్మసీ. ఇంటర్/డిగ్రీ /బి. ఫార్మసీ. పోస్ట్ గ్రాడ్యుయేషన్ - ఎం బి ఎ,/ఎం సి ఎ, /ఎం ఫార్మసీ విద్యార్హతలు గల అభ్యర్థులు 19సం.నుండి 39 సం. వయసు వారికి ఇందులో ఉద్యోగ అవకాశాలు కలిపించబడుతాయని వారు తెలియచేశారు. కాబటి ఉద్యోగ ఆశక్తి గల అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు అందరూ నిడదవోలు ఎస్వీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కి ఉదయం 10 గంటలకు హాజరై ఈ అవకాశం ను వినియోగించు కోవలెనని వారు ఆ ప్రకటన లో తెలియచేశారు.

# విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

## విశాఖ ఉక్కు 32 మంది అమరవీరుల ప్రాణ త్యాగ ఫలితం

**ఉత్తరాంధ్ర ప్రజా సమితి ఆధ్వర్యంలో ...**
**విశాఖ ఉక్కు ప్రైవేటైజేషన్ వ్యతిరేక ర్యాలీ లో పాల్గొన్న డాక్టర్ అనుసూరి పద్మలత..**
**విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటు సంస్థకు అప్పగించరాదు.**
**విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత ఉక్కు గనులు కేటాయించాలి....**
**తొలగించిన 4500 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి డాక్టర్ అనుసూరి పద్మలత..**




**రాజమహేంద్రవరం, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** విశాఖపట్నం ఉత్తరాంధ్ర ప్రజా సమితి అధ్యక్షులు వి.వి రమణమూర్తి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు,
ఈ ర్యాలీలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత పాల్గొన్నారు,
డాక్టర్ పద్మలత విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన నుండి కూడా అనేక అడ్డంకులు వచ్చాయి . 30 వేల ఎకరాలను రైతుల నుండి తీసుకుని విశాఖ ఉక్కు కర్మాగారంకు శంకుస్థాపన చేసిన నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఈ ప్లాంట్ ను తమిళనాడుకు తరలించాలని ప్రయత్నిస్తే ఆంధ్రా ప్రజలు "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అనే ఉద్యమ బాట పట్టి , 32 మంది ప్రాణాలు కూడా అర్పించారు. ఆ అమరవీరుల త్యాగ ఫలితంగానే విశాఖలోని మూడు వేల టన్నుల సామర్థ్యం కలిగిన విశాఖ ఉక్కు ప్లాంటు నిర్మాణం జరిగింది. ఇంతకాలం లాభాల బాటలో విజయవంతంగా నడుపుతున్న ప్లాంట్ సామర్థ్యాన్ని 7 వేల టన్నులకు పెంచాలని నాటి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన అమలు పరచడం వల్ల , సొంత ఉక్కు గనులు లేని విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాల ఊబిలోకి కురుకుపోయింది, ఆఖరికి విశాఖ స్టీల్ ప్లాంటు ను మూసే వేసే పరిస్థితి వచ్చిందని డాక్టర్ పద్మలత గుర్తు చేశారు. ఇప్పుడు స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటు కంపెనీలకు అమ్మేస్తాము అని 2021 లో కేంద్ర ప్రభుత్వము ప్రతిపాదన తేవడంతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలలో ఆందోళన నెలకొందని అని స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న 4500 కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే విధంగా విధుల నుండి తొలగించడం చాలా దారుణం అని అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమం డాబా గార్డెన్స్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నుండి జీవీఎంసీ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ గాంధీ విగ్రహం వరకు సాగింది ఈ ర్యాలీలో విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని, ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని తొలగించిన 4500 మంది కాంట్రాక్టు కార్మికులు తిరిగి విధులలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో విశాఖ కార్మిక ఉద్యోగ సంఘాలు, విశాఖ ఉక్కు ఉద్యమ నేత కొప్పుల పరంధామయ్య, విద్యార్థులు, సైకాలజిస్ట్ డాక్టర్ కళ్యాణి, స్టీల్ ప్లాంట్ విశ్రాంతి ఉద్యోగి మేడిశెట్టి వీర రాఘవులు, లాయర్లు తదితరులు పాల్గొన్నారు..

# ఎల్బిఆర్సీఈలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**మైలవరం, అక్టోబర్ 2: (ఆంధ్రపత్రిక) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ155వ జయంతి వేడుకలు, మరియు మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 120వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి సూచనలతో స్వభావ స్వచ్ఛత – సంస్కార స్వచ్ఛత గత నెల 17 నుండి ఈనెల 2 వరకు నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా బుధవారం కళాశాల విద్యార్థిని, విద్యార్థులు కాలేజ్ కాంటీన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసి ప్లాస్టిక్ చెత్తను పోగు చేసారు. స్ఫూర్తి – ది లిటరరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో వ్యాసరచన, ఆన్లైన్ క్విజ్ పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అప్పారావు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె.అప్పారావు మాట్లాడుతూ మనిషిని మహాత్మునిగా చేసే సద్గుణాలను మనకు చూపించిన మార్గదర్శకులు జాతిపిత మహాత్మా గాంధీజీ కాగా, నిరాడంబరత, నీతి నిజాయితీలతో తన జీవితాన్నే ఆదర్శ గ్రంథంగా మలచిన గొప్ప దార్శనికులు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అని గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి సేవలను కొనియాడారు. అలాగే ప్రతి ఒక్కరు పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు చీపురు చేతబట్టి చెత్తా చెదారాన్ని ఊడ్చివేయడం ద్వారా ప్రజల్లో చెతన్యం తీసుకొని రావాలని కోరారు. కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్లీన్ ఇండియా కోసం కృషి చేస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అలాగే వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు "స్వభావ –స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత " పై ప్లెడ్జ్ చేశారు, అనంతరం బ్యానర్లు, ఫ్లకార్డ్స్ పట్టుకొని ర్యాలీ చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.శివహరి ప్రసాద్, డీన్స్, వివిధ విభాగాధిపతులు, ఎన్.ఎస్.ఎస్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎల్. నరేంద్ర, మై భారత్ పోర్టల్ ద్వారా రిజిస్టర్ అయిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో జాతిపిత మహాత్మకి ఘన నివాళులు





**విశాఖపట్నం, అక్టోబర్ 02 (ఆంధ్రపత్రిక):** సత్యం, అహింస మార్గాలతోనే దేశ స్వాతంత్ర్యాన్ని సాధించవచ్చునని నమ్మి భారత దేశ స్వతంత్ర్యాన్ని సాధించి తెచ్చి పెట్టిన మహెూన్నత వ్యక్తి జాతిపిత, బాపూజి మహాత్మాగాంధీ అని, జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జివిఎంసి సమీపంలో సెంట్రల్ పార్కు వద్ద ఉన్న వారి విగ్రహాలకు జివిఎంసి కార్పొరేటర్లు భీశెట్టి వసంత లక్ష్మి, బిపిన్ జైన్, అధికారులతో కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, భారత స్వాతంత్రోద్యమంలో చురుకైన పాత్రను పోషించి సత్యం, అహింస మార్గాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహెూన్నత వ్యక్తి జాతిపిత బాపూజి మహాత్మాగాంధీ అని కొనియాడారు. గాంధీ నమ్మిన సిద్ధాంతాలు సహాయ నిరాకరణ, సత్యాగ్రహం, మురికివాడల పరిశుభ్రం తదితర వంటివి చేసేవారని తెలిపారు. అలాగే లాల్ బహుదూర్ శాస్త్రి గొప్ప స్వాతంత్ర సమరయోధుడిని మహాత్మా గాం ధీకి నమ్మకస్తుడని, జై జవాన్ జై కిసాన్ యుద్ధ సమయంలో బాగా పనిచేశారని, భారత దేశ రెండవ ప్రధానిగా పనిచేశారని ఆయన తెలిపారు. ఇటువంటి మహాపురుషులని పుడమి ఉన్నంతవరకు ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ నేపథ్యంలో "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛ భారత్ దివాస్" కార్యక్రమాన్ని కాపులప్పాడ డంపింగ్ యార్డ్ వద్ద బుధవారం ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహిస్తున్నామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు ఎస్.ఎస్.వర్మ, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పి.డి. యుసిడి ఎం.వి.డి. ఫణిరామ్, కార్యదర్శి బి.వెంకట రమణ, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణా రావు, జోనల్ కమీషనర్లు పి.సింహాచలం, కె.శివ ప్రసాద్, మల్లయ్య నాయుడు, బి.రాము, కార్య నిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మునికి ఎమ్మెల్యే బూచేపల్లి ఘన నివాళి





**దర్శి అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఘన నివాళులర్పించారు. దర్శి వైసీపీ కార్యాలయంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత జాతికి మహనీయులు మహాత్మా గాంధీజి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం దర్శి మండలం దేవవరం గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని జమాల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని హాస్పిటల్ కి వెళ్లి తిరుపతి రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ ఎం భాష, కుమ్మిత అంజిరెడ్డి, సోము దుర్గారెడ్డి, బండి గోపాల్ రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చల్లా బాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి,అక్టోబర్02(ఆంధ్రపత్రిక) :** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఈనెల 4 నుంచి 12 వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ఈనెల 04 న పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. దీంతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ( చిట్టి) బుధవారం బోయకొండలో పర్యటన ప్రాంతాల ను పర్యవేక్షించారు. అనంతరం ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయకొండ సుబ్బు, పవన్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఓంశక్తి ఆలయ సభ్యులచే సంఘమిత్ర వృద్ధాశ్రమానికి వస్తువుల వితరణ




**వి.కోట అక్టోబర్ 02(ఆంధ్ర పత్రిక):** స్థానిక శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో వెలసిన ఓం శక్తి దేవాలయం సి62 ఓం శక్తి గుడి కమిటీ మెంబర్లు అందరూ కలిసి మహాలయ అమావాస్య సందర్భంగా భారత్ నగర్లో గల సంఘమిత్ర వృద్ధాశ్రమ వృద్ధులకు వస్త్ర, అన్నదానము చేశారు. ఈ కార్యక్రమంలో ఓంశక్తి ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో ఉమ్మడి నాయకుల ఆత్మీయ సమావేశం



**ఐరాల, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** ఐరాల మండలంలో ఉమ్మడి నాయకుల ఆత్మీయ బుధవారం ఐరాల మండల లో నీ అన్ని గ్రామ పంచాయితీ ల అభివృద్ధి కొరకు చేపట్టవలసిన కార్యక్రమాలు పై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు,ప్రముఖ పారిశ్రామిక వేత్త సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నన్నపనేని వెంకటేష్ నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు జయచంద్రయ్య, మునీశ్వర్ రెడ్డి,నటరాజ్,కాలవగడ్డ ప్రసాద్,జలీల్ బాషా,కక్కే ప్రశాంత్,వీర రాఘవులు నాయుడు,గడ్డం బాబు,లోకయ్య,రాము,దయానంద నాయుడు,గుర్రప్ప నాయుడు,మిరియం ప్రసాద్ నాయుడు,రాజేష్ నాయుడు, కుమార్ ,చలపతి,నీలి గణపతి మరియు జనసేన పార్టీ జనసైనికుడు రజాక్, తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి



**మైలవరం, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** మైలవరం బార్ అసోసియేషన్ హాల్ నందు బుధవారం భారత స్వతంత్ర సమర యోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీటి కిషోర్, సీనియర్ న్యాయవాది ఎస్వికే సత్యనారాయణరావు లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదే సందర్భంగా భారత మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని కూడా ఘనంగా నిర్వహించిన న్యాయవాదులు అనంతరం ప్రసంగిస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పావులూరి వెంకట శేషగిరిరావు, బుద్ధవరపు వెంకటరావు, న్యాయవాదులు ఎం శరత్ బాబు, ఎం తనూజ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించిన తెలుగు తమ్ముళ్లు



**మైలవరం, అక్టోబర్ 2: (ఆంధ్రపత్రిక) :** మైలవరంలోని టిడిపి పార్టీ కార్యాలయం నందు బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వసంతం కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు టిడిపి కార్యాలయం నందు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, స్వాతంత్ర ఉద్యమంలో ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్, వసంత కృష్ణ ప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం



**మైలవరం, అక్టోబర్ 2: (ఆంధ్రపత్రిక) :** మైలవరం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మైలవరం పెద్ద హరిజనవాడలో ఇటీవల వచ్చిన వరరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం 10,000 రూ పాయలు ప్రభుత్వం సహా యం చేసిన సందర్భంగా మహిళలు అందరు కలిసి స్వచ్ఛందంగా గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చిత్ర పటాలకు బుధవారం పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో మైలవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పలువురు సహాయ కార్యక్రమాలు



**రెంటచింతల అక్టోబర్ 02(ఆంధ్రపత్రిక) :** అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఈ రోజు రెంటచింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన కు బెడ్ షీట్స్, పిల్లోస్ బహుకరించారు. ఈ కార్యక్రమం లో రెంటచింతల మండల ఆర్య వైశ్య మాజీ అధ్యక్షులు ఏచూరి వెంకట సైదయ్య వారి సతీమణి మరియు అడ్వకెట్ లక్ష్మి ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. వారిని మెడికల్ ఆఫీసర్ గారు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు, అలాగే రెంటచింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు మంచి నీరు త్రాగటం కొరకు ఒక వాటర్ ఫిల్టర్ అవసరాన్ని గుర్తించి వెంటనే స్పందించి గౌరు అమరనాగేశ్వరరావు కుమారుడు గౌరుశివపుల్లారావు ఒక వాటర్ ఫిల్టర్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కొనుగోలు చేసి బహుకరించడం జరిగింది. హాస్పిటల్ అభివృద్ధి లో నేను ఒక భాగస్తుడను అయినందుకు నాకు ఎంతో సంతోషం గా ఉంది అని తెలిపారు,వారికి పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ గారు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. అలాగే మరోసారి రెంటచింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తమ దాతృత్వం చాటుకొన్న రెంటచింతల లోని "సాగర్ మాత కేటరింగ్" యాజమాన్యం ఇగుటూరి సత్యనారాయణ రెడ్డి వారి కుమారులు నరేంద్ర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి , ఒబుల్ రెడ్డి, ఆరోగ్య కేంద్రానికి 70 కుర్చీలను బహుకరించినారు. మెడికల్ ఆఫీసర్ గారినీ కలిసి ఏమైనా అవసరాలు ఉన్నాయా అని అడుగగా, మీటింగ్ జరుగు సమయంలో కూర్చోవడానికి కొన్ని కుర్చీలు అవసరమని తెలుపగ వెంటనే స్పందించిన సాగర్ మాత కేటరింగ్ యాజమాన్యం వారు 70 కుర్చీలను బహుకరించడం జరిగింది. మెడికల్ ఆఫీసర్ వారిని అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా పల్స్ పోలియో కార్యక్రమం సమయంలో విధులలో ఉన్న ఆరోగ్య సిబ్బంది అందరి కి ఉచితంగా భోజనం పాకెట్స్ అందించిన న విషయం గుర్తు చేసినారు. వీరి ధాతృత్వానికి అభినందలు తెలియజేసినారు. సత్యనారాయణ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య అభివృద్ధి లో నేను భాగస్వామి అయినందుకు మాకు చాలా సంతోషం గా ఉన్నది అని తెలిపారు.

# అహింసా వాదంతో భారత జాతికి స్వాతంత్ర్రం తెచ్చిన యుగపురుషుడు గాంధీ

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** అహింసా వాదంతో భారత జాతికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన యుగపురుషుడిగా మహాత్మా గాంధీ చరిత్రలో నిలిచారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో 154వ గాంధీ జయంతి కార్యక్రమం జరిగింది. స్థానికంగా ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా తదితరులు ఉన్నారు. అనంతరం ప్రజలనుద్దేశించి మీడియాతోను ఆయన మాట్లాడారు. జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు గాంధీజీ అని కలెక్టర్ తెలిపారు. కుల, వర్ణ బేధాలు లేని గొప్ప వ్యక్తిగా ఎదుగుతూనే, స్వాతంత్ర ఉద్యమానికి కోట్లాది మందిని కదిలించే శక్తిగా మారారని వర్ణించారు. ప్రజలను చైతన్యవంతులనుగా చేసి స్వాతంత్ర ఉద్యమానికి నడుం బిగించారన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింసా వాదంతోనే గడగడలాడించారని ప్రశంసించారు. గాంధీజీ చేసిన కృషిని భావిత రాల ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలలో జాతీయ భావాన్ని నింపి, భారత జాతి గౌరవాన్ని మరింత ఇనుమడింప చేశారన్నారు. జాతిపితగా చరిత్రకెక్కారన్నారని ఆయన అభివర్ణించారు. గాంధీజీ కన్న కలలు, చేసిన కృషిని భావితరాలకు అర్థమయ్యేలా వివరించాల్సిన అవసరం ఉందన్నారు. పరిశుభ్రత ఎక్కడ ఉంటుందో అక్కడ దేవుడు ఉంటాడని గాంధీజీ నమ్మారని వివరించారు. భారతదేశం పరిశుభ్రంగా ఉండాలని ఎల్లప్పుడూ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చే వారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో ప్రజలంతా కార్యోన్ముఖులు కావాలన్నారు.

ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించారన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోనూ వివిధ కార్యక్రమాలను చేపట్టారన్నారు. అనారోగ్య పరిస్థితులను వ్యాపింప చేసే వాతావరణంలోనూ పరిశుద్ధ కార్మికులు ధైర్యంగా పనిచేస్తు న్నారని వివరించారు. ప్రజలు బాగుండాలి, జిల్లా, రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా ఉండాలని కోరుకుంటూ ప్రజల సంక్షేమం కొరకు పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గుర్తించాలన్నారు. గాంధీ జయంతి రోజున వారిని గౌరవించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారన్నారు. పరిసరాలు, పర్యావరణం పరిశుభ్రంగా ఉంటే స్వయం సమృద్ధి ఉండే సమాజం నిర్మించగలమన్నారు.

అహింసా వాదంతో గొప్ప ఉద్యమాలు నడిపిన గాంధీజీ ప్రజలందరికీ స్ఫూర్తిగా నిలిచారని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. పరిశుభ్రమైన సమాజ నిర్మాణం కొరకు ఆయన చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను చైతన్య పరుస్తున్నాయన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఆయనను స్ఫూర్తిగా తీసుకుని చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ డిఎం చంద్రశేఖర్, కలెక్టరేట్ ఏవో జివి సుబ్బారెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



**సంతమాగులూరు, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** మండలంలోని గ్రంథాలయం శాఖ నందు మహాత్మగాంధీ జయంతిని నిర్వహించారు. అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన స్వాతంత్ర సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మన దేశానికి స్వాతంత్రం రావడానికి మహాత్మ గాంధీ చేసిన సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మన పొన్నూరు వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**పొన్నూరు ,అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** పత్తేళ్ల కృష్ణ పత్తేళ్ల శేషగిరిరావు జ్ఞాపకార్థం నిడుబ్రోలు రైల్వేస్టేషన్ దగ్గర ఉన్న నిస్సాయులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మా సంస్థ ద్వారా చేయుటకు సహకరించిన తన్నీరు రవీంద్రబాబు కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరీ చిలకపాటి సింహాద్రి ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు అన్నదానం రక్తదానం చేయాలి అనుకున్న వాళ్లు సంప్రదించండి. 8333089722.

## మండల న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో బాపూజీకి నివాళి



**చీరాల, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** మండల న్యాయ సేవాధికార సంస్థ చీరాల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ నందు నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ యం.సుధా హాజరయ్యారు. ప్రజలంతా మహాత్ముని అడుగుజాడల్లో పయనించడం ద్వారా శాంతి యుత సమాజం సాధ్యమవుతుందని మహాత్ముడు గడిపిన అహిం సాయుత నిరాడంబర జీవిత విధానమే నేటి తరానికి కూడా ఆదర్శమని ఆమె తెలిపారు. తొలుత మహాత్ముని విగ్రహానికి సబ్ జడ్జి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. రమేష్ బాబు,మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ అధ్యక్షుడు చంద్రశేఖర్,అడ్వకేట్లు రామారావు, టి.శకుంతల, ఏ.రామకృష్ణారెడ్డి, జీ.కే ఈశ్వరి రెడ్డి, విష్ణు, పి ఎల్ వీలు యస్.డి మతీన్, ఎస్.ఎం సుభాని, జె.వి సాయి కృష్ణ , మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ కార్యవర్గ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆ డబలివ్ పీసీ షెడ్డు ప్రారంభం



**పొన్నూరు, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** పొన్నూరు మండలం ఉప్పరపాలెం గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతే హీసేవ కార్యక్రమంలో భాగంగా ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ పున ప్రారంభించడం జరిగింది. శ్రమదానం సఫాయి మిత్రలను సన్మానం చేయడం జరిగింది. ఎంపీడీవో గ ఈఓ పి ఆర్ డి ప్రజా ప్రతినిధులు గ్రామ సెక్రెటరీ , సర్పంచ్ ఎంసీ ఓ స్వచ్ఛభారత్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# బాపూజీ సిద్ధాంతం ఆచరణీయం



**పొన్నూరు, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :**జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు .ఆయన సేవలు త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఆర్య వైశ్య సంఘం మాజీ అధ్యక్షులు,శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .బాపనపల్లి మాట్లాడుతూ సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యా గ్రహము అతని ఆయుధాలు.కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూ లు వడకి, మురికి వాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటాడు. ప్రజలు అందరూ ఆయనను మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు . ఈ కార్యక్రమములో పట్టణ ప్రముఖులు, ఆర్యవైశ్యలు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు అవ్వారు వెంకటేశ్వరరావు , తాతా రాజేం ద్రప్రసాద్ , పారేపల్లి రమేష్ , బవిరిశెట్టి వెంకటేశ్వరరావు, లాయర్ గండు శ్రీనివాసరావు, జడ్పీహెచ్ హైస్కూల్ హెడ్ మాస్టర్ శివలక్ష్మి ,ఉపాధ్యాయులు కోటి రెడ్డి , శివరామకృష్ణ , రిటైర్డ్ మాస్టర్ అజిత్ కుమార్ , మాజీ హెడ్మాస్టర్ యలవర్తి వెంకటేశ్వరరావు , మాస్టర్ సాంబశివరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది.

# మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు



**బాపట్ల, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను అసోసియేటె డీన్ డాక్టర్ డి డి స్మిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డి డి స్మిత్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఇది. ఈ సంవత్సరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛతే సేవ 2024 లో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీ నుంచి నేటి వరకు మా ఎన్ఎస్ఎస్ కార్యకర్తలచే చాలా కార్యక్రమాలు చేశామన్నారు.

అలానే బాపట్ల సముద్ర తీరాన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి అక్కడికి వచ్చిన సందర్శ కులకు విద్యార్థులు సిబ్బంది ప్లాస్టిక్ వ్యర్థాల గురించి వాటి వాడటం వలన వచ్చే నష్టాల గురించి వివరి ంచారు. ఈ సింగల్ యూస్ ప్లాస్టిక్ స్థానంలో కాటన్ బ్యాగులను వాడవల సినదిగా ఇలానే మీ ప్రాంత గ్రామ ప్రజలకు కూడా తెలియజేసి స్వచ్ఛభాహే సేవ లో మనమందరం పాలు పంచుకుందామని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హెచ్ వి హేమ కుమార్ డాక్టర్ కె. కృపావతి డాక్టర్ డి. విజయ్ కుమార్ డాక్టర్ బి .రాజ్ కిరణ్ డాక్టర్ ఎన్. అశోక్ కుమార్ డాక్టర్ కే .లావణ్య అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రారంభంకానున్న దసరా నవరాత్రి మహోత్సవాలు



**వేటపాలెం, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** వేటపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అక్టోబర్ 3 నుండి దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభిస్తున్నట్లు దేవస్థాన కమిటీ అధ్యక్షులు పొంగడదండ వెంకట సుబ్బారావు బుధవారం తెలిపారు. దసరా నవరాత్రోత్సవాలలోప్రతిరోజుగ్రామోత్సవములు జరుగుతాయని, దసరా రోజు స్వామివారి శాంతి కళ్యాణ మహోత్సవములు, ప్రత్యేక పూజ కైంకర్యాదులు జరుగున న్నారు. స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకొని వారి ఆశీస్సులు పొందవలసిందిగా కమిటీ సభ్యులు భక్తులను కోరారు. అలాగే దసరా నవరాత్రులు సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం వినోద కార్యక్రమాలను, సాంఘిక నాట కాలు, బుర్రకథలు, కోలాట ప్రదర్శన, 10వ తారీకు డాన్స్ బేబీ డాన్స్ పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యదర్శి అందే రవికుమార్, కార్యనిర్వహకులు లక్ష్మీనారాయణ, ఉమామహేశ్వర రావు, సాంబశివరావు, శ్రీనివాసరావు, వెంకటరమణ, నాగ రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాత కోర్టు సముదాయంలో గాంధీ జయంతి వేడుకలు



**బాపట్ల, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఏ.జి కాలేజీ రోడ్లో ని పాత కోర్టు సముదాయము నందు బుధవారం నిర్వహించారు. సముదాయంలోనీ మహాత్మా గాంధీ విగ్రహానికి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కుమారి జి వాణి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం పవన్ కుమార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. రుక్మిణి బాపు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ శాంతి, అహింస వంటి పద్ధతుల ద్వారా ఎంతటి కార్యాన్నైనా సాధించవచ్చు నని స్వాతంత్ర్య సాధన ద్వారా నిరూపించారు.ఆనాడు ఆయన తెచ్చిన ఎన్నో సామాజిక సంస్కరణలు మహిళా సాధికారతకు పట్టంకటాయన్నారు.

కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షు డు వినుకోట సత్యప్రసాద్, న్యా యవాదులు: ఎన్. నరసిం హారావు, జడ్. భాషా, ఆర్ వెంక టేశ్వర్లు, డి భాస్కర్, కె. అవినా ష్, కె. శేష్ కుమార్, శ్రీరామ్ మూర్తి, జాకబ్, శ్రీమతి నాగమో హని, లంబు సాంబయ్య, చలపతిరావు, వై. నరేష్, నాగయ్య, లేళ్ల శ్రీను, ఫిలిప్, బండి రామ్మూర్తి, మేక శ్యామలాదేవి, రవిబాబు, నటరాజన్, స్టాలిన్లీ, సతీష్ రాజా, బెంజి శరత్ , తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధులు అహింసమూర్తి మహాత్మా గాంధీ



**పెదకూరపాడు,అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):** స్వతంత్ర సమర యోధులు అహింస మూర్తి జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని జనచైతన్యసమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతిని బుధవారం నిర్వహించారు. సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు కొప్పరావూరి సత్య నారాయణ మాట్లాడుతూ ఆనాడు మహాత్మ గాంధీ తెచ్చిన ఎన్నో సామాజిక సంస్కరణలు మహిళా సాధికారితకు పట్టం కట్టార న్నారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి పేరేచర్ల వెంకటేశ్వ ర్లు, జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, షేక్ లియాఖత్ అలీ, రామినేని శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని పలుగ్రామాలలో కూడా మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు.

# విలువలతో కూడిన విద్య అవసరం

## - కెజివి సరిత ఎస్పీ



**గుంటూరు ,అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** నేటి విద్యా విధానంలో విలువలతో కూడిన బోధన అవసరమని ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ యస్.పిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.జి.వి. సరిత పేర్కొన్నారు. ఈనెల 2వ తేదీ న గుంటూరులోని భాష్యం విద్యాసంస్థల ఆడిటోరియం లో జరిగిన మానవత ఆవిర్భావ దినోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యస్.పి సరిత ప్రసంగిస్తూ విద్యార్థులలో మానవత విలువలు, పోటీ తత్వం, సానుకూల దృక్పథాలను చిన్న వయసు నుండే నేర్పాలని కోరారు. 145 కోట్ల జనాభా ఉన్న భారతదేశం అంతర్జాతీయ క్రీడల్లో ఆరు పథకాలు పొందితే, చైనా 96 పథకాలు సాధించిందని మన యువతను సరైన మార్గంలో నడిపించడంలో విఫలమయ్యామన్నారు. బాలికలపై లైంగిక వేధింపులు, అకృత్యాలు పెరుగుతున్నాయని, సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్ లు పిల్లలను పక్కదారి పట్టిస్తున్నాయని, తల్లిదండ్రులు జాగ్రత్త పడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు . మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గత రెండు సంవత్సరాలుగా గుంటూరులో మానవత్వాన్ని నింపే బహుముఖ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. నేర పరిశోధన విభాగ డి.యస్.పి. గోలి లక్ష్మయ్య ప్రసంగిస్తూ విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత నేటి సమాజంపై ఉందన్నారు. తల్లిదండ్రుల కళ్ళల్లో వెన్నెల పూలు పూయించడానికి విద్యార్థులు నైతికత, మానవత లాంటి లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి రోజున మానవత ఆవిర్భావ దినోత్సవ సభ జరుపుకోవడం హర్షనీయమన్నారు. మహాత్మా గాంధీజీ 1920 వ దశాబ్దంలో భారతదేశ రాజకీయాల్లో ప్రవేశించి స్వాతంత్ర్య ఉద్యమంలో సామాన్య ప్రజలను సైతం భాగస్వామ్యం చేయడాన్ని విద్యార్థులకు వివరించారు. బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ 60 వేల రూపాయల విలువ చేసే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ మెటీరియల్ తో కూడిన 200 పుస్తకాలను గుంటూరు నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అందివ్వడం అభినందనీయమన్నారు. మానవత చైర్మన్ పావులూరి రమేష్ ప్రసంగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ 2004లో ప్రారంభమై, నేడు 125 శాఖలకు విస్తరించి 75 వేల మంది సభ్యులతో సమాజ సేవలో భాగస్వామ్యం అయిందన్నారు. గుంటూరు నగరంలో గత రెండు సంవత్సరాలుగా వెయ్యి మంది సభ్యులతో సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహించడం సంతృప్తి ని చ్చిందన్నారు. మానవత అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ కె.జి.వి. సరిత, గోలి లక్ష్మయ్య లాంటి నిజాయితీ, సేవా గుణం గల అధికారులు నేటి సమాజంలో అవసరమన్నారు. మానవత కార్యదర్శి కె. సతీష్ నేతృత్వంలో గుంటూరు నగరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 8 వ తరగతి చదువుతున్న 200 మంది విద్యార్థినీ, విద్యార్థులను ఎంపిక చేసి, వారికి ఉచితంగా మెటీరియల్ తో పాటు ప్రతి ఆదివారం ప్రఖ్యాత నిపుణులు గా పేరుగాంచిన ప్రకాశ్ తో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. మానవత ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంటూరు నగరంలో విశిష్ట సేవలను అందిస్తున్న కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ నేతలు అల్లా బక్షు, ముజీబ్ మరియు సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ కార్యదర్శి వి. నాగేశ్వరరావు, మానవత కోశాధికారి టీ.వి. సాయిరాం, టి. ధనుంజయ రెడ్డి, చావా శివాజీ, బి .ఎన్. మిత్ర, ఉప్పల సాంబశివరావు, ఎన్. సాంబశివరావు, వి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజంలో గాంధీజీ నైతిక విలువలు మానవత దృక్పథం మృగ్యమైనాయ్

## - వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి




**గుంటూరు ,అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** భారతదేశంలో నేటి సమాజంలో గాంధీజీ కలలు కన్న నైతిక విలువలు, మానవత దృక్పథం, నిస్వార్థ సేవ అన్ని స్థాయిలలో మృగ్యమైనాయని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల రెండవ తేదీన గుంటూరులోని జిన్నా టవర్ సెంటర్ దగ్గర గల మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ నేటి రాజకీయ నేతలు ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందటా నికి ప్రయత్నిస్తున్నారని వీటికి భిన్నంగా మహాత్మా గాంధీజీ ప్రజలను ఐక్యపరుస్తూ స్వాతంత్ర్యమ ఉద్యమంలో అందర్నీ భాగస్వామ్యం చేశారన్నారు. సత్యం, అహింస ప్రాతిపదికన స్వాతంత్ర్య ఉద్యమా న్ని నడిపినారని గుర్తు చేశారు. ఆర్థిక సమానత్వం, స్త్రీ పురుష సమానత్వం, పేద ప్రజల ఉద్ధరణ ,సామాజిక న్యాయం కై పోరాడిన మహనీయులు గాంధీజీ అని కొనియాడారు. గ్రామ స్వరాజ్యసాధన జరగాలని స్వరాజ్యం సురాజ్యంగా ఆవిష్కరించబడాలని ఆశించారన్నారు. శాసనమండలి సభ్యులు కె. యస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ గాంధీజీ అసమానతలు లేని సమాజాన్ని ఆశించారన్నారు. రాజకీయ అవినీతికి తావు ఉండకూడదు అని బోధించారన్నారు. పరమత సహనం ఉండాలని బోధిస్తూ ప్రాణాలను అర్పించిన మహనీయులు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ఆర్గనేజింగ్ కమిషనర్ ప్రత్తిపాటి శ్రీనివాసరావు, జిల్లా సెక్రెటరీ ఎం. ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు అభినందనీయం



**బాపట్ల ,అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక) :** ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు అభినందనీయం అని ఆచార్య ఎన్జీ రంగ విశ్వ విద్యాలయం,బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ అహర విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కలాశాల అసోసియేట్ డీన్ మొగల్. సర్దార్ బేగ్ అన్నారు.

బుదవారం కలశాల ప్రాంగణంలో గాంధీజయంతి వేడుకేలను నిర్వ హించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగా జతిపిత విగ్రహానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించటం జరిడింది. అలాగే విద్యార్థులు పట్టన ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయటం జరిగింది. స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తను సేకరించారు. ప్లాస్టిక్ నిర్మూలన, పరిశుభ్రత యొక్క ముఖ్యత్వాన్ని తెలిపేలా ర్యాలీ నిర్వహించారు. " ఒక్క అడుగు స్వచ్ఛత వైపు", ప్లాక్టిక్ వద్దు సంచులే ముద్దు" "క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా" అనే నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులకు సమాజసేవ పట్ల ఉన్న ఉత్సాహానికి అభినందించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ విమల బీర, డాక్టర్ బ్లెస్సీ సాగర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీల్లు పాల్గొన్నారు.



దసరా మహోత్సవాల
సందర్భంగా విద్యుత్ కాంతులతో
ముస్తాభైన ఇంద్రకీలాద్రి..

ఆంధ్రపత్రిక ఫొటోలు:
సిహెచ్.విజయభాస్కర్











బ్రహ్మోత్సవాలకు ముస్థాబైన
తిరుమల తిరుపతి దేవస్థానం







## విజయవాడలో మరోమారు
# భారీ వర్షం
### ఇంద్రకీలాద్రి పనులకు అంతరాయం





**విజయవాడ, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):**విజయవాడ నగరంలో బుధవారం మధ్యాహ్నం కుండపోత వర్షం పడింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అత్యంత వేడితో చెమటలు కక్కిన బెజవాడ ప్రజలకు ఊరట లభించింది. ఒక్కసారిగా వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. గాలి దుమారంతో కూడిన భారీ వర్షం పడింది. ఈ వానతో ప్రధాన రహదారులు జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే, భారీ వర్షం కారణంగా ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల పనులకు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారుల్లోని లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరింది. దీంతో ఆ వరద నీటిని తొలగించేందుకు వీఎంసీ సిబ్బంది రంగంలోకి దిగారు. కాగా, ఇప్పటికే ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు పనులు తుది దశకు చేరుకున్నాయి. నిన్న సాయంత్రం వాహనాలకు అనుమతివ్వాల్సిన పరిస్థితికి అంతరాయం తగిలింది. దసరా ఉత్సవాలలో భక్తులకు శరణ్యం కానున్న లిఫ్ట్ మార్గం.. ఇటీవలే వరద బీభత్సం నుంచి విజయవాడ బయటపడింది.



## సీఎంకి ఘన స్వాగతం పలికిన
# ప్రజాప్రతినిధులు

**మచిలీపట్టణం, అక్టోబర్ 2 (ఆంధ్రప్రత్రిక):**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం ఉదయం 11 గంటలకు మచిలీపట్టణం చేరుకున్నారు. కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లా తాడేపల్లి నుండి హెలికాప్టర్‌లో మచిలీపట్టణం ఏ.జె.కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యేలు వెనిగళ్ళ రాము, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజు, మండలి బుద్ధ ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ ,జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ, మాజీ డిప్యూటీ స్పీకర్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి సోడిశెట్టి బాలాజీ రావు, ప్రభృతులు పుష్పగుచ్ఛాలు, మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.



ఉండవల్లిలోని సీఎం నివాసంలో రాష్ట్ర సీఎం చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి. గృహ మరియు పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా సీఎంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మాగుంట..



గాంధీ జయంతి సందర్భంగా మర్రిపూడి గ్రామంలో జిల్లా పంచాయతి రాజ్ శాఖ వారు నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో పాల్గొన్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి , ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా, పిడి,డిడబ్ల్యూఎంఎ జోసెఫ్ కుమార్, సీఇఓ చిరంజీవి, పి.డి డిఆర్‌డిఎ పి.డి వసుంధర, మరియు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విశాఖ కేంద్రంగా రైల్వే జోన్‌కు
# భూమి పూజ



### అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ వెల్లడి

**విశాఖపట్టణం, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):**త్వరలోనే విశాఖ కేంద్రంగా రైల్వే జోన్‌కు భూమి పూజ జరుగుతుందని కేంద్ర రైల్వే పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ సీఎం రమేశ్ తెలిపారు. కేంద్ర రైల్వే పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్‌గా ఎంపికైన తరవాత తొలిసారిగా విశాఖకు వచ్చిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్‌కు విమనాశ్రయంలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

త్వరలోనే విశాఖ కేంద్రంగా రైల్వే జోన్‌కు భూమి పూజ జరుగు తుందని, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రైల్వే జోన్ కార్యాలయం, ఇతర కార్యకలాపాలకు కావలసిన భూమిని రైల్వే శాఖకు అందించారని తెలిపారు.ఉత్తరాంధ్రతో పాటు, రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కృషి చేస్తానన్నారు.

పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు, భాజపా మాజీ శాసనమండలి సభ్యులు పీవీఎన్ మాధవ్ ఇతర భాజపా రాష్ట్ర నేతలు ఎంపీ రమేశ్‌కు ఘనస్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# అటకెక్కిన పథకాలు

- అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం
- నాలుగు నెలల్లోనే ప్రజా వ్యతిరేకత
- మాజీ సిఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్



**అమరావతి, అక్టోబర్ 2 (ఆంధ్రపత్రిక):**కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయ్యిందని, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని మాజీ సిఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన 4 నెలల్లోనే వారిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవెనూ లేదు. స్కూల్స్ పోయాయి, చదువులు పోయాయి. విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి అటకెక్కాయి. ఆస్పత్రుల అభివృద్ధి, ఆరోగ్యశ్రీ, రేషన్ డోర్ డెలివరీ, వాలంటీర్ల వ్యవస్థ, రైతు భరోసా పోయింది. ఏపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి గట్టిగా తీసుకెళ్లాలని వారిని ఆదేశించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ..'విజయవాడ వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతం. ఎన్యుమరేషన్‌ను సరిగ్గా చేయలేక పోయారు. కలెక్టర్ల కార్యాలయం చుట్టూ బాధితులు తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. తమకు నచ్చిన వారికి మాత్రమే డబ్బులు ఇస్తున్నారు. పార్టీని బలోపేతం చేసే కార్యక్రమాలు మొదలుపెట్టా, పార్టీ పిలుపు ఇస్తే పైస్థాయి నుంచి కిందిస్థాయి వరకూ కదలిక రావాలి. ప్రజల తరఫున పోరాటాల్లో చురుగ్గా ఉండాలని చెప్పారు.



### కల్తీ నెయ్యి వాడకంపై
# ఆధారాలు ఉన్నాయి
### తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి

**నెల్లూరు, అక్టోబర్ 2 (ఆంధ్రప్రత్రిక):**తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించాం నడానికి అనేక ఆధారాలు ఉన్నాయని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి తెలిపారు. నెల్లూరు తెదేపా జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి భక్తుడికి నిజం చెప్పాల్సిన బాధ్యత సీఎం చంద్రబాబుపై ఉందన్నారు. అందుకే పబ్లిక్ డొమైన్‌లో ప్రతి జీవో గురించి తెలుసుకునే అవకాశం చంద్రబాబు కల్పించారని, వైకాపా అధినేత జగన్‌లా జీవోలను దాచిపెట్టే సంస్కృతి సీఎంకు లేదని చెప్పారు.

### శ్రీవారి బ్రహ్మోత్సవాల దర్భ చాప, తాడు
# ఊరేగింపు





**తిరుమల,అక్టోబరు 2 (ఆంధ్రప్రత్రిక):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణానికి ఉపయోగించే దర్భ చాప, తాడును టిటిడి అటవీ విభాగం కార్యాలయం నుండి బుధవారం డిఎఫ్‌వో శ్రీనివాసులు, సిబ్బంది ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం శ్రీవారి ఆలయం రంగనాయకుల మండపంలోని శేషవాహనంపై దర్భతో తయారుచేసిన చాప, తాడును ఉంచారు. ఈ నెల 4వ తేదీ జరిగే ధ్వజారోహణంలో వీటిని ఉపయోగిస్తారు. ధ్వజారోహణానికి దర్భ చాప, తాడు కీలకం. బ్రహ్మోత్సవాల ఆరంభానికి సూచికగా ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభంపైకి గరుడ పతాకం ఎగురవేసి ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. రుత్వికులు వేద మంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూ చుడతారు. దర్భతో పేనిన తాడును ధ్వజస్తంభంపై వరకు చుడతారు. వీటి తయారీ కోసం టిటిడి అటవీ శాఖ 10 రోజుల ముందునుంచే కసరత్తు చేస్తుంది. దర్భలో శివ దర్భ, విష్ణు దర్భ అనే రెండు రకాలు ఉండగా, తిరుమలలో విష్ణు దర్భను ఉపయోగిస్తారు. ఇందుకోసం ఏర్పేడు మండలం చెల్లూరు గ్రామంలో విష్ణుదర్భను టిటిడి అటవీ సిబ్బంది సేకరించారు. దీన్ని తిరుమలకు తెచ్చి తక్కువ ఎండలో వారం రోజులు ఎండబెట్టి బాగా శుభ్రపరచి, చాప, తాడు తయారు చేశారు. అటవీశాఖ సిబ్బంది 22 అడుగుల పొడవు, ఏడున్నర అడుగుల వెడల్పుతో దర్భ చాప, 225 మీటర్ల పొడవు తాడు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి రమణారెడ్డి, శ్రీనివాసులు, రామకోటి తదితరులు పాల్గొన్నారు.



మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రవిప్రియ సంస్థల అధినేత కంది రవిశంకర్, జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్,...



గాంధీ జయంతి సందర్భంగా ఒంగోలులోని గాంధీ రోడ్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా, అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## భోగాపురం విమానాశ్రయ నిర్మాణం
# పూర్తిచేస్తాం



### మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, అక్టోబర్ 2 (ఆంధ్రప్రత్రిక):** భోగాపురం విమానాశ్రయ నిర్మాణం పూర్తి చేస్తామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో కూడా ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా పాతపట్నం నియోజకవర్గంలో ఐటీడీఏ మంజూరుకు, వెనుకబడిన ప్రాంతంలో విద్యారంగం అభివృద్ధి చేసేందుకు ఐటీఐ కళాశాలను మంజూరు చేస్తామని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో ప్రధానమంత్రి జన్మాన్ వసతి గృహానికి కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. పాతపట్నం సామాజిక ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ప్రారంభించిన మూడు ఎత్తిపోతల పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. అత్యంత వెనుకబాటుకు గురైన పాతపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.


# నిర్యాణము




నా భర్త గారైన

**శ్రీ గాధంశెట్టి సుబ్బారావు గారు**

ది. 18-09-2024 బుధవారం స్వర్గస్తులైనారు
ది. 30-09-2024 సోమవారం కర్మ ప్రారంభం
ది. 02-10-2024 బుధవారం ధర్మోదకాలు, తిలోదకాలు
ది. 03-10-2024 గురువారం ఆశీర్వచనాలు, వైకుంఠ సమారాధన, పొత్తర్లు,

బాపట్ల, జి.బి.సి. రోడ్ (శ్రీ తిరుమల టవర్స్) లోని మా స్వగృహము నందు జరుగును.
కావున తెలియపరచటమైనది.

ఇట్లు
**గాధంశెట్టి రామసీతమ్మ**
అల్లుడు - కుమార్తె: మోరిశెట్టి ప్రదీప్ కుమార్ - అశ్విని వెంకట సుబ్బమ్మ


Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com